మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ శ్రీచక్ర న్యూస్ టీవీని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్, షేర్ చేయండి.

https://www.sreechakranews.com

శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 344 | కర్నూలు | ఆదివారం, 28 ఏప్రిల్ 2024

పేజీలు 09 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad

దేశంలో ఉగ్రవాదం తుదముట్టించాలి

- మూడోసారి మోడీనే గెలిపించాలి
- పోరుబందర్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పిలుపు

శ్రీపోరుబందర్, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

వరుసగా మూడోసారి నరేంద్ర మోదీని భారత ప్రధానిని చేయాలని దేశ ప్రజలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. శనివారం పోర్ బందరులో బీజేపీ అభ్యర్థి మనుశుక్ మాండవ్యాకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా మాట్లాడారు. ముచ్చటగా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ అవకాశం ఇస్తే.. ఆయన దేశంలో నక్సలిజానికి, ఉగ్రవాదానికి చరమగీతం పాడతారన్నారు. అయితే కాశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని బీజేపీ రద్దు చేసిందని.. అయితే ఆ ఆర్టికల్ రద్దును కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారని అమిత్ షా ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాశ్మీర్‌లో రక్త ప్రవాహం కోసమే రాహుల్ ఈ విధంగా వ్యవహరించారని అమిత్ షా ఆరోపించారు. గత అయిదేళ్లలో కాశ్మీర్‌లో ఒక్క రక్తపాత ఘటన కూడా చోటు చేసుకోలేదని అమిత్ షా ఈ సందర్భంగా ఉదాహరించారు. అలాగే దేశంలో ఉగ్రవాదం, నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ పని చేస్తున్నారనీ వివరించారు. అలాగే ప్రదానిగా మన్మోహన్ సింగ్ ఉన్నప్పుడు దేశంలో ఎలా ఉంది, మోదీ ప్రధానిగా ఉన్నప్పుడు దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో ఓ సారి ఆలోచించాలని ప్రజలకు ఈ సందర్భంగా సూచించారు. ఇక భారత్‌లో పుల్వామా, యూరీ ఘటనలకు పాక్ దుశ్చర్యలకు పాల్పడితే.. భారత్ మాత్రం సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా ఆ దేశానికి జవాబు ఇచ్చిందని ఈ సందర్భంగా అమిత్ షా గుర్తు చేశారు. అలాగే కాంగ్రెస్ పాలనలో భారత్ ఆర్థిక పరిస్థితి 11వ స్థానంలో ఉండేదని.. కానీ మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్ ఆర్థిక పరిస్థితి 5వ స్థానానికి ఎగబాకిందన్నారు. అదీ కూడా కేవలం 10 ఏళ్లలోనే అని అమిత్ షా గుర్తు చేశారు. ప్రధానిగా మోదీకి మరో అవకాశం ఇస్తే.. భారతదేశాన్ని ప్రపంచంలోనే మూడో అతిపెద్ద శక్తిగా ఆవతరింప చేస్తారని.. అందుకు తాను గ్యారంటీ అని అమిత్ షా స్పష్టం చేశారు.

ఐదేళ్ల పాలన చరిత్రలో నిలుస్తుంది

- నవరత్నాలతో పేదలకు సంక్షేమం అందించా
- 99శాతం హామీలు అమలు చేసిన ఘనత మాది
- అదే లక్ష్యంతో మరింత మేలు చేసేలా ముందుకు
- పథకాలు కొనసాగిస్తూనే మరిన్ని సంక్షేమాల అమలు
- మేనిఫెస్టో అంటూ పరమపవిత్ర గ్రంథం
- పార్టీ కార్యాలయంలో మేనిఫెస్టో విడుదల చేసిన జగన్

మేనిఫెస్టో 2019
నేను విన్నాను.. నేను ఉన్నాను..
మేనిఫెస్టో 2024
99%
మా నమ్మకం నువ్వే జగన్

అమరావతి, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

ఆంధ్రప్రదేశ్‌లో గత 58 నెలల కాలంలో హామీలు అమలు చేసిన తీరు చరిత్రలోనే నిలిచిపోతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా చిరునవ్వుతో ప్రజలకు తోడుగా ఉన్నామని, ఆఖరికి కోవిడ్ లాంటి కష్టకాలంలోనూ సాకులు చెప్పకుండా సంక్షేమం అమలు చేశామని సీఎం జగన్ చెప్పారు. శనివారం ఉదయం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో 2024ను విడుదల చేశారు. మేనిఫెస్టో అంటే పవిత్రమైన గ్రంథం. గతంలో ఎన్నికలప్పుడు రంగు రంగుల హామీలతో ముందుకు వచ్చేవారు. కానీ, మేం మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించాం. గత ఐదేళ్లలోనే మేనిఫెస్టోకు ప్రాధాన్యత వచ్చింది. ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో, అధికారి దగ్గర మేనిఫెస్టో ఉంది. రాష్ట్రంలో ప్రతీ ఇంటికి మేనిఫెస్టోను పంపించాం. ఓ ప్రొగ్రెస్ కార్డు మాదిరి ఏం ఏం చేశామన్నది ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిస్తూ వచ్చాం. ఈ 58 నెలల్లో పథకాల్ని డోర్ డెలివరీ చేశాం. ఏ నెలలో ఏ పథకాల్ని ఇస్తామో చెప్పి మరీ అమలు చేశామని అన్నారు. 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశాం. 2014లోనూ నాకు బాగా గుర్తుంది. ఆనాడు కూడా చేయగలిగిందే చెప్పాం. అమలు చేసినా, చేయకున్నా.. చంద్రబాబులా హామీలు ఇచ్చేదామని చాలామంది నా మంచి కోసమంటూ చెప్పారు. కానీ, నేను మాత్రం మోసపూరిత హామీల్లో చంద్రబాబుతో పోటీ పడలేకపోయా. చరిత్రలో చరిత్రహీనుడిగా మిగిలిపోకుండా ఉండేందుకు.. చేయగలిగింది మాత్రమే చెప్పా. 2019లో చేయగలిగిందే చెప్పా. చెప్పిందంతా చేసి చూపించి ప్రజలకు దగ్గరకు ఒక హీరోగా వెళ్తున్నా. ఇదీ గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా. ప్రజలు ఈ తేడా గమనించాలి. నాయకుడిని నమ్మి ప్రజలు ఓటేస్తారు. లీడర్‌షిప్ అంటే చెప్పిన ప్రతీ మాట అమలు చేస్తూ ముందుకు వెళ్లడమేనని

▶ (మిగతా 2వ పేజీలో..)

౯౯ శాతం హామీలను నెరవేర్చిన ఏకైక పార్టీ వైసీపీనే

- పేదవాడి జీవన ప్రమాణాలకు అనుగుణంగా మేనిఫెస్టో
- మంత్రి బొత్స సత్యనారాయణ

విశాఖపట్నం, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

మేనిఫెస్టోలో ఉన్న 99 శాతం హామీలను నెరవేర్చిన ఏకైక పార్టీ వైసీపీనే అని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. దేశ రాజకీయాల్లో ఏ పార్టీ ఇంత పెద్ద మొత్తంలో మేనిఫెస్టోని అమలు చేయలేదన్నారు. చంద్రబాబు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేశారని విరుచుకుపడ్డారు. డ్వాక్రా మహిళలకు కూడా బకాయిలను చెల్లించామన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం సీఎం జగన్ రాజధాని అంశాన్ని మేనిఫెస్టోలో పెట్టారని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అధికార వైసీపీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసింది. శనివారం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ఆ పార్టీ అధినేత, సీఎం వైఎస్ జగన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ మేనిఫెస్టోపై మంత్రి బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. పేద వాడి జీవన ప్రమాణాలకు అనుగుణంగా తమ మేనిఫెస్టో ఉందని అన్నారు. మేనిఫెస్టో భగవద్గీత, బైబిల్, ఖురాన్ అని తమ నాయకుడు జగన్ చెప్పారన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోను 99 శాతం అమలు చేశామన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడులాగా వారి మేనిఫెస్టో పేరుతో తాము దగా చేయమన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయంపై ఈ ఐదేళ్లు ఫోకస్ పెట్టామని ఉద్ఘాటించారు. వచ్చే ఐదేళ్లు కూడా వాటిపై దృష్టి పెడతామన్నారు. విశాఖపట్నాన్ని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాల నేది సీఎం జగన్ కల అని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోనే రిఫరెండంగా తీసుకుంటున్నామన్నారు. రూ. 25 వేల లోపు జీతం ఉన్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు నవరత్నాలు అందించడం శుభపరిణామమని మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.

నవరత్నాల పేరుతో నవ మోసాలు

- నేరాలు, ఘోరాల్లో జగన్‌ది పిహెచ్‌డి
- వైసీపీ అధికారంలోకి వస్తే ఏపీలో మళ్లీ అరాచకం
- బ్యాండేజి తీయడంతో బండారం బట్టబయలు
- పోలవరంతో పాటు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం
- విద్యా,ఉద్యోగ రంగాలకు పెద్దపీట వేస్తాం
- నెల్లూరు ప్రచారంలో చంద్రబాబు హామీ

2

నేరాలు, ఘోరాలు, అరాచకాల్లో సీఎం జగన్ రెడ్డి పీహెచ్డీ చేశారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. రాష్ట్రంలో దొంగలు పడ్డారని.. మనల్ని మనం కాపాడుకోవాలంటే అందరం కర్రలు చేతపట్టి రోడ్ల మీదకి రావాలని పిలుపునిచ్చారు. రాతియుగం పోవాలి, స్వర్ణయుగం రావాలని చెప్పారు. ఈ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే అభివృద్ధి చేస్తాం.. వైసీపీ అధికారంలోకి వస్తే ఏపీలో మళ్లీ అరాచకం సృష్టిస్తుందని చంద్రబాబు విరుచుకుపడ్డారు.

- నెల్లూరు, ఏప్రిల్27(శ్రీచక్ర) :

అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

- గుజరాత్‌కు చెందిన ముగ్గురు మహిళలు మృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్27(శ్రీచక్ర) :

అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంద. ఈ ప్రమాదంలో గుజరాత్‌కు చెందిన ముగ్గురు మహిళలు మృతి చెందారు. వీరి కారు సౌత్ కరోలినాలోని గ్రీన్‌విల్లే కౌంటీలోని బ్రిడ్జ్ మీదకు రాగానే అదుపు తప్పి బ్రిడ్జి మీద నుంచి 20 అడుగుల పైకి ఎగిరి ఎదురుగా ఉన్న చెట్లను ఢకొ?ట్టిడంతో ఈ ప్రమాదం జరిగినట్లు చీఫ్ డిప్యూటీ కరోనర్ మైక్ ఎల్లిస్ మీడియాకు వెల్లడించారు. ఈ ఘటనలో గుజరాత్‌లోని ఆనంద్ జిల్లాకు చెందినటువంటి రేఖాబెన్ పటేల్, సంగీతాబెన్ పటేల్, మనీషాబెన్ పటేల్ మృతి చెందారని.. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

సోషల్ మీడియాలోకి కెసిఆర్

- తింటుంటే రెండుసార్లు కరెంట్ పోయిందని ట్వీట్

హైదరాబాద్, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సోషల్ మీడియాలోకి ప్రవేశించారు. శనివారమే ఎక్స్ ఖాతా తెరిచిన కేసీఆర్.. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను ప్రస్తావిస్తూ ట్వీట్లు చేస్తున్నారు. మహబూబ్ నగర్ పర్యటనలో ఉన్న కేసీఆర్ కరెంట్ కోతలపై ట్వీట్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో చాలా చిత్రవిచిత్రమైన సంఘటనలు జరుగుతున్నాయి. నేను గంట క్రితం మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో భోజనం చేస్తున్నప్పుడు రెండుసార్లు కరెంటు పోయింది. ప్రతిరోజు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కరెంటు పోవడం లేదని ఊదరగొడుతున్నారు. నాతోపాటు ఉన్న మాజీ ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాల్లో రోజుకు పదిసార్లు కరెంటు పోతున్నదని ఈ సందర్భంగా నాకు చెప్పారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ పరిపాలనా వైఫల్యానికి ఇంతకన్నా గొప్ప నిదర్శనం ఏముంటుంది? రాష్ట్ర ప్రజలు, మేధావులు ఆలోచించాలి అని కేసీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

నవరత్నాల పేరుతో నవ మోసాలు

- నేరాలు, ఘోరాల్లో జగన్‌ది పిహెచ్‌డి
- వైసీపీ అధికారంలోకి వస్తే ఏపీలో మళ్లీ అరాచకం
- బ్యాండేజి తీయడంతో బండారం బట్టబయలు
- పోలవరంతో పాటు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం
- విద్యా,ఉద్యోగ రంగాలకు పెద్దపీట వేస్తాం
- నెల్లూరు ప్రచారంలో చంద్రబాబు హామీ

నెల్లూరు, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

నేరాలు, ఘోరాలు, అరాచకాల్లో సీఎం జగన్ రెడ్డి పీహెచ్డీ చేశారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. రాష్ట్రంలో దొంగలు పడ్డారని.. మనల్ని మనం కాపాడుకోవాలంటే అందరం కర్రలు చేతపట్టి రోడ్ల మీదకి రావాలని పిలుపునిచ్చారు. రాతియుగం పోవాలి, స్వర్ణయుగం రావాలని చెప్పారు. ఈ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే అభివృద్ధి చేస్తాం.. వైసీపీ అధికారంలోకి వస్తే ఏపీలో మళ్లీ అరాచకం సృష్టిస్తుందని చంద్రబాబు విరుచుకుపడ్డారు. నెల్లూరుపాళెం కూడలిలో 'ప్రజాగళం' భారీ బహిరంగ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ నవరత్నాలు.. నవమోసాలు అయ్యాయని దుయ్యబట్టారు. 'గులకరాయితో హత్యాయత్నం చేశానని నాపై నింద వేశారు. కోడి కత్తి కేసులోనూ ఇలాంటి ఆరోపణలే చేశారు. బ్యాండేజ్ తీయకుండా డ్రామాలు చేద్దామని జగన్ అనుకున్నారు. అందరూ హేళన చేయడంతో ఇవాళ బ్యాండేజ్ తీసేశారు. గాయం కపడిందా?' అని చంద్రబాబు ఎద్దేవా చేశారు. ఈ సభలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, ఎన్డీఏ కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు. నెల్లూరుపాళెం కూడలి జనసంద్రంగా మారింది. కూటమి పార్టీల శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఆత్మకూరు పసుపుమయంగా మారింది. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగించారు. రాష్ట్రంలో సైకో జగన్, విజయసాయి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి తప్పించి ఎవరూ బాగుపడలేదన్నారు. ఒక నాయకుడికి పరిపాలన దక్షత ఉండాలన్నారు. సంపద సృష్టించాలి.. కానీ ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేయకూడదని హితవు పలికారు. తెలుగు జాతికి, తెలుగువారికి, రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన వ్యక్తి.. ఈ సైకో జగన్ అని విమర్శించారు. జాబు రావాలంటే బాబు రావాలి, గంజాయి ఉండాలంటే జగన్ ఉండాలన్నారు. చంద్రబాబు అంటే ఓ బ్రాండ్ అని చెప్పారు. అభివృద్ధి జరిగితే సంపద పెరుగుతుందన్నారు. సంపద పెరిగితే ఆదాయాలు పెరుగుతాయని.. ఆర్థిక వ్యవస్థలో ఇదో రహస్యమని వివరించారు. జగన్ అస్సలు చదువుకున్నారా అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో మన భూములు, ఆస్తులకి రక్షణ లేదన్నారు. బ్రిటీషు కాలం నుంచి వచ్చిన చట్టాలని, రికార్డులని మార్చేశారని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో మీరు కొట్టే దెబ్బ అదిరిపోవాలి. సీనియర్ నేత, అనుభవం ఉన్న వ్యక్తి,.. జిల్లాను అభివృద్ధి చేసిన వ్యక్తి ఆనం రామనారాయణరెడ్డి. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి రాజకీయం, డబ్బులు అవసరం లేదు. తాను సంపాదించిన డబ్బు ప్రజల కోసం ఖర్చుపెట్టారు. పోటీకి ఎవరిని పెట్టారో చూశారా? ఆ వ్యక్తిని ఎప్పుడైనా చూశారా? ఏమైనా అభివృద్ధి చేశారా? సోమశిల డ్యాం, కండలేరు డ్యాంని నిర్మించి డెల్టాని సుస్థిరత చేసిన వ్యక్తి ఎన్టీఆర్, టీడీపీ. నెల్లూరు జిల్లాలో బ్రహ్మాండంగా పంటలు పండుతున్నాయంటే, అది ఎన్టీఆర్ పుణ్యం. ఇక్కడో ఎమ్మెల్యే ఉన్నాడు... దోచుకోవడం తప్పించి అభివృద్ధిపై శ్రద్ధ లేదు. మరో మంత్రి ఉన్నాడు... ఆయనకు గనుల మీదే దృష్టి. కరోనా సమయంలో అందరూ ఇళ్లలో ఉంటే... రైతులు కష్టించి పంటలు పండించారు. ధాన్యం అమ్మకాల్లోనూ దోచుకున్నారు. రైతులకు ఏడాదికి రూ.25వేలు ఇస్తాం. వ్యవసాయంలో యాంత్రీకరణ తీసుకొస్తాం. పోలవరంతో పాటు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. నదులను అనుసంధానం చేస్తాం' అని చంద్రబాబు హామీ ఇచ్చారు. 'ఇవాళ వైసీపీ మేనిఫెస్టో విడుదల చేస్తే, రైతులకు సంబంధించి ఒక్క పథకం లేదు. మద్యపాన నిషేధం చేస్తానని చేశారా?... మద్యం మీదా దోచుకుంటున్నారా? లేదా? మద్యపాన నిషేధం చేసి ఓట్లు అడుగుతానని అన్నాడు. సిగ్గులేకుండా ఓట్లు అడుగుతున్నాడు. మహిళల తాళిబొట్లు తెంచేశాడు. గులకరాయి డ్రామా బయటపడింది. అందరూ బ్యాండ్లు పెట్టుకుంటున్నారు. గులకరాయితో హత్యాయత్నం చేశారంటారు. కోడికత్తిని గుచ్చారంటారు. బాబాయిని గొడ్డలితో నరికి చంపుతారు. ట్యాంకులో నీళ్లుంటే ట్యాపుల్లో నీళ్లొస్తాయి. రూ.14 లక్షల కోట్లు అప్పు చేశాడు. ఒక్కొక్కరి నెత్తిన రూ.8లక్షల అప్పు పెట్టాడు. ఇసుక, గంజాయి, ఎర్రచందనం, మైనింగ్ కుంభకోణాలు... నాపైన ఎవరైనా కేసులు పెట్టారా? నేను తప్పులు చేశానా? అడ్డొచ్చిన వారిని నరికేస్తారా? ఇప్పుడేమో మేము శత్రువులంటున్నారు. రాజకీయ ప్రత్యర్థులు, వైసీపీకి ఓట్లు వేయని వారు శత్రువులా? మళ్లీ పాత రాష్ట్రం రావాలంటే... గంజాయి, డ్రగ్స్ పోవాలంటే ఈ ఎన్నికల్లో కూటమి గెలవాలి. మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేస్తా. పది రోజులు మీరు పనిచేయండి... మీ భవిష్యత్తుకి బంగారు బాటలు వేసే బాధ్యత నేను తీసుకుంటా' అని చంద్రబాబు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రాగానే అంగన్‌వాడీలు, హోంగార్డులు, ఉపాధ్యాయులకు న్యాయం చేస్తామని తెదేపా అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. సీఎం జగన్ రూ.14 లక్షల కోట్లు అప్పు చేశారు. పోలవరాన్ని పూర్తి చేస్తానని చెప్పి.. గోదావరిలో కలిపారు. వారంలోగా సీపీఎస్ రద్దు చేస్తానన్న హామీ నెరవేరిందా? రాష్ట్రంలో ఉత్తరకొరియా పరిస్థితి నెలకొంది. ఉద్యోగాలు ఇస్తామనే హామీ వైకాపా మేనిఫెస్టోలో లేదు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాగానే తొలి సంతకం డీఎస్సీ పైనే. ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఆర్థిక సాయం చేస్తా. తల్లికి వందనం కింద ప్రతి పిల్లవాడికి ఏటా రూ.15 వేలు ఇస్తా. ఆత్మకూరు సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది. వచ్చే ఎన్నికల్లో మీ జీవితాలు మార్చే బటన్ నొక్కండి. రాష్ట్రంలో దొంగలు పడ్డారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలి. ఈ ఎన్నికలు మన భవిష్యత్‌ను మార్చబోతున్నాయి. మేం వస్తే అభివృద్ధి.. వైకాపా వస్తే అరాచకం. మా పాలన స్వర్ణయుగం.. వైకాపా పాలన రాతియుగం. సీఎం జగన్ ఇవాళ చేతులెత్తేశారు. వైకాపా మేనిఫెస్టోతో పోలిస్తే.. మా మేనిఫెస్టో సూపర్ సక్సెస్. చంద్రబాబు అంటే అభివృద్ధికి బ్రాండ్. నేరాలు, ఘోరాలు చేయడంలో జగన్ పీహెచ్‌డీ చేశారు. వైకాపా మేనిఫెస్టోలో రైతులకు ఏమీ చెప్పని దుర్మార్గుడు జగన్. తమ మేనిఫెస్టో భగవద్గీత, బైబిల్, ఖురాన్ అని అన్నారు. అందులో హామీలను నెరవేర్చారా? మద్య నిషేధం చేస్తానన్న హామీ ఏమైంది? స్వార్థం కోసం మహిళల తాళిబొట్లు తెంపేసిన వ్యక్తి జగన్' అని చంద్రబాబు విమర్శించారు.

ఐదేళ్ల పాలన చరిత్రలో నిలుస్తుంది

▶ (మొదటి పేజీ తరువాయి)

అన్నారు. నా పాదయాత్రలో ఎన్నో కష్టాలు చూశాం. చదివించా లని ఉన్నా.. చదివించలేని తల్లుల పరిస్థితిని కళ్లారా చూశా. నేను చూసిన పరిస్థితులకు పరిష్కారం కోసం ఈ 58 నెలల పాలనతో పని చేశా. పేదలకు సంక్షేమం అందించాం. అర్హులను జల్లెడ పట్టి మరీ వెతికి సంక్షేమం అందించాం. ఎమ్మెల్యేలు గడప గడపకు వెళ్లడమూ ఎప్పుడూ జరగలేదన్నారు. ప్రజలు నమ్మి ఓటేస్తే కనీసం ఒక్క హామీ అయినా చంద్రబాబు నాయుడు అమలు చేశారా?. ముఖ్యమైన హామీలతో చంద్రబాబు సంతకం పెట్టి గతంలో ఇదే కూటమి ప్రజలను మోసం చేసింది. రుణమాఫీ, డ్వాక్రా రుణాల పేరుతోనూ చంద్రబాబు మోసం చేశారు. సున్నా వడ్డీని ఎగ్గొట్టారు. సింగపూర్‌ను మించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతీ నగరంలోనూ హైటెక్ సిటీ కడతానంటూ అబద్దాలు చెప్పారు. కనీసం ప్రత్యేక హోదా అంశాన్ని కూడా పట్టించుకోకుండా.. అదేమైనా సంజీవనా? అంటూ వెటకారంగా మాట్లాడారు. సాధ్యంకాని హామీలిచ్చి చంద్రబాబు చేసింది మోసం కాదా? విశ్వసనీయత లేనప్పుడు రాజకీయాలు చేయడం ఎందుకు?. రాజకీయ నాయకుడంటే.. తాను చనిపోయాక ప్రతీ ఇంట్లో తన ఫొటో, పేదవాడి గుండెల్లో మనం ఉండాలనే తాపత్రయం ఉండాలని అన్నారు. మొట్టమొదటిసారిగా సామాజిక న్యాయం అమలు అవుతోంది. సామాజిక న్యాయం మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తున్నాం. చట్టం అమలు చేసి 50 శాతం రిజర్వేషన్లతో నామినేటెడ్ పదవులు ఇచ్చామని అన్నారు. బీసీ, ఎస్టీ, ఎస్టీ, మైనారిటీలకు పదవులిచ్చాం. 60 శాతం మంత్రి పదవులు పేద విద్యార్థులు అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడితే మంచి ఉద్యోగాలు వస్తాయి. గ్రామ సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యాన్ని సాధ్యం చేసి చూపించాం. పంటల కొనుగోలులో దళారుల వ్యవస్థ లేకుండా చేశామని అన్నారు. మేం ఇచ్చిన హామీలను ఎంతో నిష్టగా అమలు చేశాం. ఎక్కడా లంచాల ప్రస్తావన లేకుండా డీబీటీ ద్వారా సంక్షేమం అందించాం. 2014-19 మధ్య 32 వేల ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారు. గత 58 నెలల్లో 2 లక్షల 31 వేల ఉద్యోగాలిచ్చాం. ఆరోగ్యశ్రీ, సంపూర్ణ పోషణ, ఫీజు రియంబర్స్‌మెంట్, గోరుముద్ద, ఈ పథకాలన్నీ ఆపడం ఎవరి చేత కాదు. జగన్ ఎంతో కష్టపడితేనే ఈ పథకాలు అమలు అవుతున్నాయి. వీటిని ఆపడం, తొలగించడం ఎవరి వల్ల కాదు. చంద్రబాబు చెబుతున్న పథకాలను లక్షా 21 వేల కోట్ల రూపాయలు అవసరం. మనం అమలు చేస్తున్న పథకాలకు ఏడాదికి 29 వేల 100 కోట్లు ఖర్చు చేయాల్సిందే. అంటే.. చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్, సూపర్ 10 హామీలకు మన సంక్షేమ పథకాల కలిపి అమలు అమలు చేయాలంటే కచ్చితంగా అక్షరాల లక్షా 50 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. మరి ఇది ఎలా సాధ్యం?.. మాట్లాడితే చంద్రబాబు సంపద సృష్టిస్తానంటారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో సంపద సృష్టిని పరిశీలిస్తే.. ప్రతీ ఏడాదిలోనూ రెవెన్యూ లోటే కనిపించింది. మరి ఎక్కడ సృష్టించారు? తాను సంపద సృష్టించానని చంద్రబాబు సిగ్గు లేకుండా ఎలా చెప్పుకుంటున్నారు? అని సీఎం జగన్ నిలదీశారు. సమర్థవంతమైన ఆర్థిక నియంత్రణ కూడా లేదు. 2014-19 చంద్రబాబు పాలనలో అప్పులు భారీగా పెరిగాయి. చంద్రబాబు హయాంలో అప్పులు 21.8 శాతం పెరిగాయి. మా పాలనలో అప్పులు కేవలం 12.13 శాతానికి పరిమితమైంది. రెండేళ్లలో కోవిడ్ పరిస్థితులతో ఆదాయం తగ్గినా సంక్షేమ పథకాలు అమలు చేశాం. చంద్రబాబు హయాంలో 4.47 శాతం జీఎస్ డీపీ ఉంటే మన హయాంలో 4.83 శాతం జీఎస్ డీపీ ఉంది. ట్యాక్స్‌లు వేసి బాదేస్తున్నారని ప్రచారం చేస్తున్నారు. అది కూడా చూద్దాం. చంద్రబాబు హయాంలో పన్నుల భారం 6.57 శాతం అయితే జగన్ హయాంలో 6.35 శాతం. అన్నింటికీ లెక్కలు ఉన్నాయి. జగన్ ఎప్పుడు అబద్దాలు ఆడదు. జగన్ ఎప్పుడూ మోసం చేయడు. పేదలను ప్రేమించి, అభిమానించే విషయంలో మేనిఫెస్టోలో పెట్టినా.. పెట్టకపోయినా జగన్ వేసిన అడుగులు రాష్ట్రంలో ఎవరూ వేయలేరు. అవకాశం, వెసులుబాటు ఏమాత్రం ఉన్నా కూడా జగన్ పేదవాళ్ల కోసం అడుగులు వేస్తాడు. పేదవాళు మంచి చేసే విషయంలో జగన్‌కు ఉన్న ప్రేమ మరెవరికీ ఉండదు.. ఉండబోదు. జగన్‌కు మనసు ఉంది. కల్మషం లేదు. పెన్షన్‌ల విషయంలో అవ్వాతాతల మీద చూపించిన ప్రేమ చరిత్రలో ఎవరూ చూపించలేదని అన్నారు. ఇకపోతే రెండు పేజీలతో కూడిన మేనిఫెస్టోను సీఎం జగన్ విడుదల చేశారు. ఇప్పుడు అమలు చేస్తున్న పథకాల విస్తరణ.. 9 ముఖ్యమైన హామీలతో కూడిన వైఎస్సార్‌సీపీ 2024 మేనిఫెస్టో చదివి వినిపించారు. రెండు విడతల్లో పెన్షన్ రూ.3,500 దాకా పెంపు(2028 జనవరిలో రూ.250, 2029 జనవరిలో రూ.250 పెంచుతాం) 66 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం దేశంలో ఏపీ తప్ప మరొకటి లేదన్నారు. అమ్మ ఒడి, విద్యాకానుక, మహిళలకు వైఎస్సార్ చేయూత తదితర పథకాల కొనసాగింపు. వైఎస్సార్ చేయూత పథకం 4 విడతల్లో రూ.75 వేల నుంచి రూ. లక్షా 50 వేలకు పెంపు. అమ్మ ఒడి రెండు వేలకు పెంచుతాం. రూ. 17వేలు చేస్తాం. తల్లుల చేతికి రూ.15 వేలు అందిస్తాం అన్నారు. రాబోయే ఐదేళ్లలో వైద్యంపై స్పెషల్ ఫోకస్ పెడతామన్నారు. వైఎస్సార్ కాపు నేస్తం పథకం కొనసాగింపు.. నాలుగు దఫాల్లో రూ.60 వేల నుంచి రూ.లక్షా 20వేలకు పెంచుతామని అన్నారు. నాలుగు దఫాల్లో ఈబీసీ నేస్తం 45 వేల నుంచి లక్షా 5 వేల రూపాయలకు పెంపు. వైస్సార్ రైతు భరోసా రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంపు.. కౌలు రైతులకు కూడా రైతు భరోసా వర్తింపు, మత్స్యకార భరోసా కింద ఐదు విడతల్లో రూ.50 వేలు అందజేత, వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.3 లక్షల రుణం, ఆటోలకు ట్యాక్సీలు కొనుగోలు చేసేవారికి వడ్డీ రాయితీ. ఆటోలకు, ట్యాక్సీలకు వచ్చే ఐదేళ్లలో రూ.50 వేలు వాహన మిత్రను ఐదేళ్లలో రూ.50 వేల నుంచి లక్ష రూపాయలకు పెంచుతాం వంటి హామీలను పొందుపర్చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేనిఫెస్టో అంటే పవిత్రమైన గ్రంథం. భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించామన్నారు. 58 నెలల కాలంలో హామీలు అమలు చేసిన తీరు చరిత్రలోనే నిలిచిపోతుందన్నారు. మోసపూరిత హామీల్లో చంద్రబాబుతో పోటీ పడలేకపోయా.. చరిత్రలో చరిత్రహీనుడిగా మిగిలిపోకుండా ఉండేందుకు.. చేయగలిగింది మాత్రమే చెప్పా. అది చేసి చూపించి ప్రజలకు దగ్గరకు వెళ్తున్నా అని అన్నారు. 2019 ఎన్నికల సమయంలో నవరత్నాల పేరిట మేనిఫెస్టోను విడుదల చేశామని సీఎం జగన్ అన్నారు. 99 శాతం హామీలు నెరవేర్చామన్నారు. డీబీటీ ద్వారా లబ్దిదారుల ఖాతాల్లో రూ.2.68 లక్షల కోట్లు జమ చేశామన్నారు. నాన్ డీబీటీ లబ్దిదారుల ఖాతాల్లో రూ.1.78 లక్షల కోట్లు, అమ్మఒడి పథకం ద్వారా రూ.26,067 కోట్లు, జగనన్న వసతి దీవెన పథకం ద్వారా రూ.12,609 కోట్లు, వైఎస్సార్ భరోసా కోసం రూ.34,378 కోట్లు ఖర్చు చేశామన్నారు. 2019 నాటి టీడీపీ మేనిఫెస్టో కాపీని చూపిస్తూ జగన్ విమర్శల వర్షం కురిపించారు. ఆ మేనిఫెస్టో పాంప్లెట్ లో చంద్రబాబు, పవన్ కల్యాణ్, నరేంద్ర మోదీ ఫొటోలను చూపిస్తూ.. అప్పుడు అదే ముగ్గురితో, ఇప్పుడు అదే ముగ్గురితో కొత్త పాంప్లెట్ ను ముద్రించి పంచుతున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ అలవికాని హామీలను చెబుతూ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని జగన్ మండిపడ్డారు.

రైతుల ఆగ్రహం చూస్తారు

- బిఆర్ఎస్ నేతల విమర్శలు

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని స్థానిక బిఆర్ఎస్ నేతలు అన్నారు. సాగుకు సరిపడా నీరు, కరెంట్ ఇవ్వకపోవడంతో పంటలు ఎండిపోయి తీవ్ర నష్టాల పాలయ్యారు అన్నదాతలను పట్టించుకోవడం లేదన్నరు. దీంతో రేవంత్ ప్రభుత్వంపై రైతులు గుర్రుగా ఉన్నారు. రేవంత్ రెడ్డికి ఓటేసినందుకు ఇప్పుడు బాధపడుతున్నామని రైతులు పేర్కొంటున్నారని వారు అన్నారు. ఈ ఎన్నికల్లో వీరంతా మళ్లీ బిఆర్ఎస్‌కు ఓటేస్తారని అన్నారు. నాగర్‌కర్నూల్‌లో వీరు మాట్లాడుతూ.. ఉన్న వడ్లను కొనేందుకు దిక్కు లేదు. ఇక బోనస్ ఎవడిస్తడు. వడ్లన్నీ కుప్ప పోస్తే అవి వర్షానికి తడిసిపోయాయి. వాటిని కొనేతోడే లేదు.. బోనస్ ఎక్కడుంది..? ఎంత ఎండిపోతే అంత నయమనిపిస్తుంది. రుణమాఫీ జోలికి పోతే కొట్టేటట్టు ఉన్నారు. రుణమాఫీ అడిగితే వాళ్లు చెప్పుతో కొట్టడం కాదు.. రేవంత్‌కు ఓటు వేసినందుకు మా చెప్పుతో మేం కొట్టుకోవాలి. రైతులను రేవంత్ మోసం చేసిండు. మనషులు చనిపోతే కనిపిస్తరు.. అదే దేవుళ్లు చనిపోతే కనిపించరు.. కాబట్టే రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్లు వేసి కాలం గడుపుతున్నారని వారు పేర్కొన్నారు.

నగరంలో బిఆర్ఎస్ ఇన్‌ఛార్జిల నియామకం

హైదరాబాద్, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సమన్వయంపై బీఆర్ఎస్ ప్రత్యేక దృష్టి సారించింది. నామినేషన్ల దాఖలు గడువు ముగియడంతో ప్రచారపర్వాన్ని పరుగెత్తించేలా.. పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం కోసం సీనియర్ నేతలకు బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ శనివారం నియోజకవర్గాల వారీగా, పలు డివిజన్లకు సమన్వయకర్తలను నియమించారు. జూబ్లీహిల్స్ కుషేక్‌అబ్దుల్లాసోహైల్‌ను, సికింద్రాబాద్‌కు రాజీవ్‌సాగర్‌ను, అంబర్‌పేటకు దాసోజు శ్రవణ్‌ను, సనత్‌నగర్‌కు వెంకట్‌రెడ్డిని, ముషీరాబద్‌కు పీ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎండీ సలీమ్‌లను, నాంపల్లికి మహమూద్‌అలీ, ప్రభాకర్‌రావులను, ఖైరతాబాద్‌కు ఎంఎన్ శ్రీనివాస్‌ను నియమించారు. డివిజన్లకు: వెంకటేశ్వరకాలనీ- మన్నె కవితారెడ్డి, ఖైరతాబాద్-మన్నె గోవర్ధన్‌రెడ్డి, జూబ్లీహిల్స్ - వెంకటేష్, బంజారాహిల్స్ - విప్లవ్‌కుమార్, హిమాయత్‌నగర్-హేమలత, బాబుయాదవ్, సోమాజిగూడ - ఆశిష్ యాదవ్.

దళితులు, ఆదివాసీలు, గిరిజనులపై దాడులు

- దయనీయంగా బడుగు బలహీనవర్గాల బతుకులు
- సిఎం జగన్‌కు షర్మిల సంచలన లేఖ

అమరావతి, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

ఆంధ్రప్రదేశ్‌లో దళితులు, ఆదివాసీలు, గిరిజనులపై దాడులు విపరీతంగా జరుగుతున్నా చర్యలు లేవని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఘనత వహించిన మీ ఏలుబడిలో బడుగు బలహీనవర్గాల బతుకులు దయనీయంగా మారాయని, జీవన ప్రమాణాలు కూడా అధ్వానంగా ఉన్నాయన్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు సంచలన లేఖ రాశారు. ఇదీ నీ పాలన అంటూ జగన్ పాలనా తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో బలహీనవర్గాల జీవన ప్రమాణాలు అత్యంత దారుణంగా ఉన్నాయన్నారు. శనివారం నాడు ఈ మేరకు ఆమె లేఖ రాశారు. వారికి రాజ్యాంగపరంగా దక్కాల్సిన హక్కులకు కూడా దిక్కులేని పరిస్థితి మీ పాలనలో ఎదురవుతోంది. నిధులు దారి మళ్లించి బ్జడెట్ పరంగా 'ఉప ప్రణాళిక'ని మంట గలిపారు. మీరొచ్చేదాకా కొనసాగుతున్న 28 పథకాలు, కార్యక్రమాలను నిర్దయగా, నిర్లక్ష్యంగా నిలిపివేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో దళితులు, ఆదివాసీలు, గిరిజనులపై దాడులు జరుగుతున్నా.. దాష్టీకాలు పెరుగుతున్నా పట్టనట్లే ఉన్నారు. వాటిని నివారించి వారిని కాపాడే నిర్దిష్ట చర్యలు లేవు. ప్రధానంగా వారికి రక్షణ లేదు. పైగా, ఇలా దాడులు దౌర్జన్యాలకు తెగబడుతున్న వారిలో ఎక్కువమంది మీ పార్టీకి చెందిన పెత్తందార్లు, మోతుబర్లు, రౌడీ మూకలే! ఉన్నారు.' అంటూ జగన్ పాలనా తీరుపై షర్మిల ధ్వజమెత్తారు. ఎక్కడ అవకాశం దొరికినా.. వేదికెక్కి ప్రసంగించినా 'నా ఎస్సీలు, నా ఎస్టీలు' అంటూనే వారిని వంచించారు. మేలు చేయకపోగా కీడు చేస్తున్నారు. దళితులపై చేసిన దాష్టీకాలకు, నేడు కోర్టులో శిక్షపడ్డా ఆయనను అందలం ఎక్కించాలని సిగ్గు, సంస్కారం వదిలేసినా మీ నాయకత్వానికే చెల్లుతుంది. ఇప్పుడు కూడా మీ పార్టీలోని దళిత నాయకులు, ఏరుదాటి తెప్పతగలేసే మీ బరితెగించిన వాలకాన్ని తట్టుకోలేక ఎలా బయటకు వస్తున్నారో వేరే చెప్పాలా ముఖ్యమంత్రిగారు!' అంటూ జగన్ తీరుపై నిప్పులు చెరిగారు షర్మిల. పేదలు పెత్తందార్లకు మధ్య క్లాస్ వార్' అంటూనే కడు పేదలైన ఎస్సీ ఎస్టీలు కోలుకోలేని విధంగా మీరు దెబ్బతీశారు. ఇంత అన్యాయమా? అన్ని విధాలా అన్యాయానికి గురవుతున్న ఎస్సీ ఎస్టీలకు సత్వరం విముక్తి కలిగించండి! 'కన్న తల్లే దయ్యమైతే తొట్టెల కట్టే స్థలం లేదన్న' సామెత చందంగా.. ప్రభుత్వమే పగబట్టినట్టుండటం.. దళిత గిరిజన వర్గాల వంచనకు నిలువెత్తు నిదర్శనం. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు జరిగిన అన్యాయానికి క్షమాపణలు కోరండి. ఇకపై ఏ వివక్షా లేకుండా, తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని మాటివ్వండి. వారి అభ్యున్నతికి అవసరమైన అన్ని చర్యల్ని తక్షణం చేపట్టండి. బాధ్యత కలిగిన రాజకీయ పక్షంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఇదే మా డిమాండ్!' అని లేఖలో తనదైన శైలిలో జగన్‌పై విరుచుకుపడ్డారు.

ఎన్నికల బరిలో ఎవరన్నా బాలనాగిరెడ్డిదే గెలుపు

- **మాజీ ఎంపీపీ రఘురామ్**

పెద్దకడబూరు, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ గురు రాఘవేంద్రస్వామి వెలసిన మంత్రాలయం నియోజకవర్గంలో ఎన్నికల బరిలో ఎవరన్నా వైసీపీ అభ్యర్థి బాలనాగిరెడ్డిదేనని మాజీ ఎంపీపీ రఘురామ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం పెద్దకడబూరులో ఆయన మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గంగా ఏర్పడినప్పటి నుంచి ఏకధాటిగా బాలనాగిరెడ్డి విజయం సాధిస్తూనే ఉన్నారని అన్నారు. టీడీపీ అభ్యర్థిగా బరిలో రాఘవేంద్రరెడ్డి నోటికి ఏది వస్తే అది మాట్లాడుతుంటారని, ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. మంత్రాలయం నియోజకవర్గంలో అభివృద్ధి ఏంటో అందరికీ తెలుసునని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు ఎంతమందికి వచ్చాయో నియోజకవర్గ ప్రజలను అడిగి తెలుసుకోవాలని చెప్పారు. అయితే జగన్మోహన్ రెడ్డి గడప గడప ప్రోగ్రాం నిర్వహించినప్పుడు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం జరిగిందన్నారు. ఏపీలో అర్ధరాత్రి ఫోన్ చేసిన పలికే ఎమ్మెల్యే ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క బాలనాగిరెడ్డి మాత్రమేనని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక విషయం చెప్పారు మనకు ఓటు వేయని వాళ్లను కూడా వారికి ఏ సమస్య వచ్చినా పరిష్కరించమని ఎమ్మెల్యేలకు సూచించారని, అదేవిధంగా నియోజకవర్గంలో 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న బాలనాగిరెడ్డి కొంతమంది ప్రజలు ఏ పార్టీ వారైనా సమస్యను తెలిపిన వెంటనే నియోజకవర్గంలో ఉన్న అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తారని పేర్కొన్నారు. బాలనాగిరెడ్డి నామినేషన్ దాఖలకు ఇసుకవేస్తే రాలనంతా జనం మంత్రాలయంలో కనిపించారని, ప్రజాబలం ఉన్నంత వరకు బాలనాగిరెడ్డికి ఓటమి ఉండదని ధీమా వ్యక్తం చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో వైసీపీ తరుపున బాలనాగిరెడ్డి నాల్గోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించి జగన్ క్యాబినెట్ లో మంత్రి పదవి చేపట్టి మంత్రాలయం నియోజకవర్గం ప్రజలకు మరిన్ని సేవలు చేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. టీడీపీ నేతల మాయ మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని, వైసీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

వైసీపీ మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తోంది

- **ఎస్.పి-95 గ్రూప్ సభ్యుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న టి.జి భరత్**

SP-95 గ్రూప్ ఆత్మీయ సమావేశం
టి.డి.పి. టీమ్
కర్నూలు నియోజకవర్గం

కర్నూలు, ఏప్రిల్ 27(శ్రీచక్ర):

వైసీపీ మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తోందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. శనివారం మౌర్య ఇన్‌లోని పరిణయ హాల్‌లో జరిగిన ఎస్.పి-95 గ్రూప్ సభ్యుల ఆత్మీయ సమావేశంలో టి.జి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.పి-95 గ్రూప్ సభ్యులు రానున్న ఎన్నికల్లో టి.జి భరత్‌కు మద్దతు తెలుపుతామని ప్రకటించారు. అనంతరం గ్రూప్ సభ్యులను ఉద్దేశించి టి.జి భరత్ మాట్లాడారు. గత ఎన్నికల్లో ముస్లిం, క్రిస్టియన్ అని కుల, మతాల పేర్లు చెప్పి గెలిచిన వైసీపీ మరోసారి అదే దారిలో గెలవాలని చూస్తోందన్నారు. అయితే ఈ ఐదేళ్లలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు వైసీపీని నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ప్రజలంతా తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని నిర్ణయించుకున్నారని ఆయన తెలిపారు. ఐదేళ్లలో నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. ఉద్యోగ అవకాశాలు లేక యువత అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెప్పుకోదగ్గ ఒక్క పరిశ్రమ కూడా రాష్ట్రానికి రాలేదన్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. కంపెనీలు రాష్ట్రానికి తీసుకొచ్చి కొత్త ఉద్యోగాలు సృష్టిస్తామని చెప్పారు. ఐదేళ్లలో కర్నూల్లో అర్హులకు సంక్షేమ పథకాలు అందలేదన్నారు. అభివృద్ధి సైతం ఏమీ లేదన్నారు. ఇక చేసేదేం లేక వైసీపీ ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థిని మార్చేసిందన్నారు. తాము 40 ఏళ్లుగా కర్నూలు ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు అవకాశం ఇస్తే పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తామన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే తనలాంటి సరైన వ్యక్తి ఎమ్మెల్యేగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని.. కర్నూల్లో తనను గెలిపించి అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎం.సీ.ఆదేప్ప, నాగరాజు, బి.శ్రీనివాసులు ఎల్ల కృష్ణుడు, శ్రీను, నాగన్న ఎస్పీ-95 గ్రూప్ సభ్యులు మరియు టిడిపి నగర ఎస్సీ సెల్ నాయకులు శివ, ఏసన్న, కర్ల, దినేష్ మహిళా నాయకురాలు శారదమ్మ, నాయకులు విక్రమ్ సింగ్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయండి

పెద్దకడబూరు, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

మంత్రాలయం నియోజకవర్గంలోని కౌతాళం గ్రామంలో రేపు ఆదివారం జరిగే టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజాగళం రోడ్ షో మరియు బహిరంగ సభను జయప్రదం చేయాలని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పెద్దకడబూరులో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు ప్రజాగళం పేరుతో ఎన్నికల ప్రచారానికి కౌతాళానికి వస్తున్నారని, కావున టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

తెలుగుదేశం పార్టీలో చేరిన శ్రీరామ్ నగర్ యువత

కర్నూలు, ఏప్రిల్ 27(శ్రీచక్ర):

కర్నూలు నగరంలోని 23వ వార్డు శ్రీరామ్ నగర్‌కు చెందిన యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. శనివారం కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ కార్యాలయంలో ఆయన్ను కలిసి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో టి.జి భరత్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతామని యువకులు చెప్పారు. అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరారు. టి.జి భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ లాగే తాను కూడా ప్రజాసేవ కోసమే రాజకీయాల్లో ఉన్నట్లు చెప్పారు. యువత కదలివచ్చి తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. టిడిపి యువ నాయకుడు సాయి ఆధ్వర్యంలో యశ్వంత్, వీరేంద్ర, హరి, లక్ష్మణ్, కన్నా, హుశేన్, తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన కర్నూలు ఇంచార్జి అర్షద్, తదితరులు పాల్గొన్నారు.

నేడు చంద్రబాబు మంత్రాలయం నియోజకవర్గంలో పర్యటన

- **కౌతాళంలో సాయంత్రం 4 గంటల నుంచి 5.30 వరకు బహిరంగ సభ**
- **కోడుమూరు నియోజకవర్గం, గూడూరులో సాయంత్రం 6.30 నుంచి 8 గంటల వరకు బహిరంగ సభ**

మంత్రాలయం, ఏప్రిల్ 27 (శ్రీచక్ర):

మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కర్నూలు జిల్లాలో పర్యటనలో భాగంగా,నేడు (ఆదివారం) మంత్రాలయం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. టీడీపీ జిల్లా పార్లమెంటు అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో, ఉమ్మడి టీడీపీ అభ్యర్థి మాధవరం రాఘవేంద్ర రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్న ప్రజాగళం బహిరంగ సభ మంత్రాలయం నియోజకవర్గం, కౌతాళం మండలంలో ఏర్పాటు చేయనున్నారు. చంద్రబాబు నాయుడు ముందుగా కౌతాళం లోని జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్ లోని హెలిప్యాడ్ కు మధ్యాహ్నం 3.45కు చేరుకుంటారని, సాయంత్రం 4 గంటలకు బస్టాండ్ సెంటర్ చేరుకుని, 5.30 గంటల వరకు బహిరంగ సభ జరుగుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి. అనంతరం అక్కడ నుంచి 5.50 గంటలకు కౌతాళం హెలిప్యాడ్ గ్రౌండ్ చేరుకుని కోడుమూరు నియోజకవర్గం గూడూరులోని బహిరంగ సభ సందర్భంగా గూడూరులోని హెలిప్యాడ్ కు 6.10 గంటలకు చేరుకొని గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ఎదురుగా, 6.25 గంటలకు చేరుకొని, సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. బహిరంగ సభ ముగిసిన తర్వాత 8.20 గంటలకు గూడూరులోని జీనియస్ గ్లోబల్ స్కూల్ చేరుకుని గూడూరు నందు రాత్రి బస చేస్తున్నట్లు టీడీపీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ప్రకటన విడుదల చేశారు.

ఘనంగా శ్రీ వాగీశతీర్థుల ఆరాధన

మంత్రాలయం, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

కర్నాటక రాష్ట్రం, నవబృందావన గడ్డపై వెలిసిన శ్రీ వాగీశతీర్థుల ఆరాధన వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, వాగీశతీర్థుల ఆరాధన వేడుకలు పురస్కరించుకుని, శ్రీవాగీశతీర్థుల బృందావనానికి విశేష పంచామృతాభి షేకం, ఫల పుష్పాభి షేకం తదితర ప్రత్యేక పూజలు చేసి హారతి ఇచ్చారు అనంతరం భక్తులు స్వామి బృందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు శ్రీ మూల రామ దేవతలకు వివిధ అభిషేకాలతో పూజలు చేసి ధూప దీప నైవేద్యాలను సమర్పించి మంగళహారతులు ఇచ్చారు. పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థులు భక్తులకు ఫల మంత్రాక్షితలను ఇచ్చి ఆశీర్వదించారు.

పోలింగ్ సిబ్బందికి సంబంధించి రెండవ విడత ర్యాండమైజేషన్ పూర్తి

- **జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా జి.సృజన**

కర్నూలు, ఏప్రిల్ 27(శ్రీచక్ర):

ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ సిబ్బంది కి సంబంధించి రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఆన్లైన్ సాఫ్ట్వేర్ లో పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ డా జి.సృజన తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జనరల్ అబ్జర్వర్లు జాఫర్, మీర్ తారీఖ్ ఆలీల సమక్షంలో పోలింగ్ సిబ్బందికి సంబంధించిన రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించి, అసెంబ్లీ నియోజక వర్గాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ కి సంబంధించి 120 శాతం బఫర్ తో సిబ్బందిని కేటాయించి, మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసి, సంబంధిత పోలింగ్ సిబ్బందికి అపాయింట్మెంట్ లెటర్ లు ఇవ్వడంతో పాటు శిక్షణ తరగతులు కూడా నిర్వహించడం జరిగిందని కలెక్టర్ జనరల్ అబ్జర్వర్లకు వివరించారు. పోలింగ్ నిర్వహణకు కేటాయించిన సిబ్బందిలో కొంతమంది మినహాయింపులు కోరుతూ దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, వారికి మెడికల్ క్యాంప్ లను నిర్వహించి జెన్యూన్ గా ఉన్న కేసులకు మినహాయింపు ఇచ్చిన తర్వాత 114 నుండి 116 శాతం బఫర్ కు చేరుకోవడం జరిగిందని తెలిపారు.. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అంగన్వాడీ వర్కర్స్ ను ఓపిఓలుగా నియమిస్తూ వారిని రిజర్వు లో ఉంచడం జరిగిందని కలెక్టర్ అబ్జర్వర్ లకు వివరించారు.. అనంతరం అబ్జర్వర్ల సమక్షంలో రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, పాణ్యం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు రిటర్నింగ్ అధికారి, కర్నూలు నగర పాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కోడుమూరు రిటర్నింగ్ అధికారి, కర్నూలు ఆర్డీఓ శేషి రెడ్డి, పత్తికొండ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ రామలక్ష్మి, ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి చిరంజీవి, మంత్రాలయం రిటర్నింగ్ అధికారి మురళి, ఆలూరు రిటర్నింగ్ అధికారి రాము నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ మధుసూదన్ రావు, జిల్లా ఖజానా శాఖ అధికారి రామచంద్ర రావు, జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి దీప్తి, జిల్లా ఇన్ఫర్మాటిక్ అధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తాను

- **కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. శ్రీహర్ష**

కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

కర్నూలు నగరంలోని కాలనీ ప్రాంతాల్లో నీటి సమస్య అధికంగా ఉందని దాన్ని పరిష్కరించేందుకు కృషి చేస్తానని కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. శ్రీహర్ష తెలిపారు. శనివారం నగరంలోని ఆరోరా నగర్, బి.క్యాంపు, 22 వ వార్డులో ఆయన ఇంటింటి ప్రచారంను చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతాల్లో పారిశుధ్యం లోపం, నీటి సరఫర సరిగ్గా లేదన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచాక ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో కెపిఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వైసీపీని గెలిపిస్తే మళ్లీ అరాచక పాలనే: కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్

- **జోహారాపురంలో టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం**

కర్నూలు, ఏప్రిల్ 27(శ్రీచక్ర) :

వైసీపీ ప్రభుత్వం మరోసారి వచ్చిందంటే అరాచక పాలనే ఉంటుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. శనివారం రాత్రి జోహరాపురంలోని మాలగేరిలో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర చేపట్టారు. ఇంటింటికి వెళ్లి పెద్దలు, మహిళలు, యువకులను కలిసి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలు పెన్షన్లు, డ్రైనేజీలు, విద్యుత్ స్తంభాలు, కరెంటు బిల్లుల సమస్యలు టీజీ భరత్‌తో మొరపెట్టుకున్నారు. తమ సమస్యలను పట్టించుకునే నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ సరైన నాయకుడు, సరైన ప్రభుత్వం లేకపోతే ప్రజలకు ఇలాంటి సమస్యలు తప్పవన్నారు. ఐదేళ్లపాటు ప్రజలకు ఇబ్బందులు మిగిల్చిన వైసీపీని మళ్లీ ఎన్నుకున్నారంటే ఈ సమస్యలు ఇలాగే పెరిగిపోతాయన్నారు. తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే ఈ సమస్యలన్నింటినీ తప్పకుండా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. తాను సేవ చేసేందుకే రాజకీయాల్లో ఉన్నానని.. తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. వైసీపీ విడుదల చేసిన మేనిఫెస్టో కంటే 100 రెట్లు తమ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో బాగుందన్నారు. తమ పార్టీ మేనిఫెస్టోను చదివిన ప్రతి ఒక్కరూ బ్రహ్మాండంగా ఉందని స్పందిస్తున్నారని తెలిపారు. ముస్లింలు తెలుగుదేశం పార్టీకి ఓటు వేయరని వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ముస్లింలే ముందుకొచ్చి తనకు ఘనంగా స్వాగతం పలికి తప్పకుండా ఓటు వేస్తామని హామీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈసారి ఎన్నికల్లో ప్రజలు తనను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో అభివృద్ధి కనుమరుగైపోయిందన్నారు. తెలుగుదేశం వస్తే అభివృద్ధికి అడుగులు పడతాయని టీజీ భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, టీడీపీ నేతలు మోహన్, మాధవస్వామి, తిమ్మోజి, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, తిమ్మప్ప, విజయుడు, రామ్ ప్రతాప్, కౌలుటలయ్య, భాస్కర్, నాగరాజు, ఆవేజ్, అబ్దుల్లా, శాంతమ్మ, చిట్టెమ్మ, అనిత, రఫిక్, శ్రీను, నాయుడు, అస్లాం, అశోక్, సికిందర్, తిరుపతయ్య, బాలస్వామి, జనసేన నేతలు పవన్, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఇంటింటా ప్రచారం

మంత్రాలయం, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

మంత్రాలయం మండల కేంద్రంలోని రామచంద్ర నగర్ లో టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో,శనివారం మంత్రాలయంలో వైసీపీ ఇంటింటా ప్రచారం కొనసాతుంది. ఇంటింటికీ తిరిగి మా సోదరుడు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య నేతృత్వంలో లాడ్జింగ్ ఏరియా లో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, సచివాలయ కో కన్వీనర్ వీకేసి రాఘవేంద్ర ఆచారి, ఉప సర్పంచ్ హోటల్ పరమేష్, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, ముఖ్య నాయకులు, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసీ అన్ని కులాల వారు పాల్గొన్నారు.

శ్రీ మఠంలో కన్నడ సినీ హీరో సుధీప్

మంత్రాలయం, ఏప్రిల్ 27,(శ్రీచక్ర) :

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం కన్నడ , తెలుగు సినీ హీరో సుధీప్ సతీ సమేతంగా శనివారం మంత్రాలయం వచ్చారు. వారికి మఠం అధికారులు స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని , ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘ వేంద్ర స్వామి మూల బృందావనన్ని దర్శించుకున్నారు. వీరికి మఠం అర్చకులు శేషవస్త్రం, ఫల మంత్రాక్షితలు, రాఘవేంద్రస్వామి మెమోంటో ఇచ్చి ఆశీర్వదించారు.వీరి వెంట మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహ స్వామి, పిఆర్వో కార్యాలయ సహయకులు వ్యాసరాజాచార్, బిందు మాధవచార్, కుర్డీ జయతీర్థాచార్ తదితరులు పాల్గొన్నారు.

నాగలాపురంలో వైసీపీకి షాక్

పెద్దకడబూరు, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

పెద్దకడబూరు మండలంలోని నాగలాపురం గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన వైసీపీ కార్యకర్తలు పెద్దతాయన్న, చిన్న తాయన్న, అనిల్, ఈరన్న, మారెప్ప , రాజు, లాజర్, ఈరన్న, సామ్సన్ శనివారం మంత్రాలయం మండలం మాధవరంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి స్వగృహంలో టీడీపీ యువనేత రామకృష్ణారెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి రామకృష్ణారెడ్డి పార్టీ కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. ఇందులో గ్రామ టీడీపీ నేత వీరేష్ ఉన్నారు.

ఓట్ల కోసం దేవుళ్ల వెంటపడ్డ బిజెపి

కొమురంభీం : బీజేపీ నేతలు ఓట్ల కోసం దేవుళ్లను రాజకీయ అంశాలుగా మార్చుకుంటున్నారని మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజల్లో మతచిచ్చు ఏరపడం గొప్పకాదని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై సీతక్క తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వివరించారు. జనం నుంచి డబ్బులు వసూల్ చేసి మరి అయోధ్యలో ఆలయం నిర్మించారని గుర్తుచేశారు. దేవుడి సెంటిమెంట్ వల్ల నాలుగు ఓట్లు పడతాయని చూస్తారని విరుచుకుపడ్డారు. బెజ్జూర్‌లో జరిగిన కాంగ్రెస్ సన్నాహక సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీతక్క మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కేసీఆర్ బయటకు వస్తాడని విమర్శించారు. మిగతా టైమ్‌లో బయటకు రాడని, ప్రజల సమస్యల గురించి పట్టించుకోడని మండిపడ్డారు. ఇప్పుడు కేసీఆర్ బయటకొచ్చి చెప్పే మాటలను ప్రజలు విశ్వసించడం లేదని విరుచుకుపడ్డారు. సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావుపై మంత్రి సీతక్క విమర్శలు గుప్పించారు.

యూనిక్ ఆకాడామీకి మంచి నీటి ఫ్రీజ్ ని బహుకరించిన ఆకుపాటి వెంకటేష్

పామూరు, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

ఆకుపాటి వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా పామూరు పట్టణం లోని అంకాలమ్మ వీధి లో యూనిక్ అకాడమీ కి మంచి నీటి ఫ్రీజ్ ని బహూకరించిన ఆకుపాటి వెంకటేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు నవోదయ కాంపిటేషన్ పోటీ పరీక్షకి ఈ మారుమూల ప్రాంతం లో ఈ అకాడమీ స్థాపించడం సంతోషకరం అని ముందుగా జంతిగా నవీన్ , మల్లె రాజేష్ ఇరువురు కలిసి ఈ ఇన్స్టిట్యూట్ స్థాపించడం శుభ పరిణామం అని వారికి ముఖ్యంగా ధన్యవాదములు అని నా పుట్టినరోజున విద్యార్థులకు అవసరమైన ఈ మంచి నీటి ఫ్రిజ్ ని బహుకరించడం సంతోషకరం అని ఆకుపాటి వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో నీరుకట్టు రసూల్ ,అవుల నారాయణ ,నర్సింగు సాంబయ్య , బండ్ల ఠాగూర్ నారాయణ, పుప్పాల రామ్మూర్తి ,కటికం భాను ,జంతిక శ్రీను , నక్క తిరుపతయ్య , మాలకొండయ్య , అఫ్రిద్ ,దీపు సింగ్ తదితర మిత్రులు పాల్గొన్నారు.

విశ్వక్ బ్రహ్మాం జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాగుంట, ఉగ్ర,

పామూరు, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

కీర్తిశేషులు మాజీ పామూరు మండల టిడిపి అధ్యక్షులు బొగ్గవరపు వీరబోచారి మనుమడు బొగ్గవరపు విశ్వక్ బ్రహ్మం జన్మదిన వేడుకల్లో పాల్గొని విశ్వక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందించిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి. ఈ కార్యక్రమంలో నాగేంద్రా చారి, సుధీర్ కుమార్ చారి, పలువురు టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర ఆలయానికి వాటర్ ఫ్రిడ్జ్ బహూకరించిన డాక్టర్ గద్దె హేమ సుధ

పామూరు, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

వరికుంటపాడు వద్దగల శ్రీ గోదాదేవి ,పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం 16000 విలువగల వాటర్ ఫ్రిడ్జ్, మంచినీటి క్యాన్లు, ఇతర సామాగ్రిని, ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు పెంద్యాల సూర్యనారాయణ గారికి అందజేసిన పామూరు పట్టణ ప్రముఖ గైనకాలజిస్ట్ వైద్యురాలు డాక్టర్ గద్దె హేమ సుధా. ఈ సందర్భంగా పెండ్యాల సూర్యనారాయణ డాక్టర్ గద్దె హేమ సుధ కి స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ హాస్పిటల్ ఎండి గద్దె శ్రీకళ, గద్దె సుధాకర్, గద్దె శేషు, గద్దె అనిత పలువురు వారి బంధువులు పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన ఆకుపాటి జన్మదిన వేడుకలు

- **ఆకుపాటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పట్టణ ప్రముఖులు**

పామూరు, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

టిడిపి యువ నాయకులు, పట్టణ రెండో ఎంపీటీసీ, డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ జన్మదిన వేడుకలు పట్టణంలోని ఆకుపాటి క్యాంపు కార్యాలయం నందు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని పలువురు ప్రజాప్రతినిధులు ,రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు ఆకుపాటిని శాలువాలతో పూలదండలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రజాప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

విక్రమ్ రెడ్డి దోపిడీ దారుడు : చంద్రబాబు నాయుడు వెల్లడి

- **జగన్మోహన్ రెడ్డి రైతులకు ద్రోహం చేశారు**
- **ఆత్మకూర్ ప్రజా గళం సభలో చంద్రబాబు వెల్లడి**

ఆత్మకూరు, ఏప్రిల్ 28 (శ్రీచక్ర) :

ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి దోపిడీ దారుడని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆత్మకూరు ప్రజా గళం బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ మేకపాటి విక్రమ్ రెడ్డి కాంట్రాక్టులలో. ఇసుక దందాలలో. గ్రావిల్ మాఫియా లలో. ఎర్రచందనం స్మగ్లింగ్ లలో. మైనింగ్ లేఅవుట్లలో దోపిడీలకు పాల్పడ్డాడని చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి దోచుకుంటుంటే నియోజకవర్గంలో విక్రమ్ రెడ్డి దోపిడీలకు అంతులేని విధంగా మారిపోయిందనిచంద్రబాబు అన్నారు. జంక్షన్ సెంటర్లలో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు నాయుడు వైసీపీ ప్రభుత్వ పాలనపై తీవ్రస్థాయిలో భుజమెత్తారు. వైసిపి పాలనలో విసుకు చెందిపోయారని. తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల సంబంధించిన అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ నియోజకవర్గంలో అభ్యర్థి అయిన ఆనం రామనారాయణ రెడ్డిని. పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని భారీ స్థాయిలో గెలుపొందాలని ఈ సందర్భంగా ఓటర్లకు పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి కొత్తగా విడుదల చేసిన మేనిఫెస్టోలో. న్యాయం చేయలేదని. రైతుల పాలిట దుర్మార్గుడని. ఆయన అన్నారు. తాను ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలలో రైతులకు 20వేల రూపాయలు సంవత్సరానికి ఇవ్వటం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా అమ్మబడి ఇంట్లో పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు అమ్మ ఒడి ఇస్తామని చంద్రబాబు నాయుడు అన్నారు.

చంద్రబాబుకు వినతులు విన్నవించుకున్న ఆనం..

ఆత్మకూరు ప్రజాగణం సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి. ఈ నియోజకవర్గానికి సంబంధించిన వినుతలుకావాలని ఆనం రామనారాయణరెడ్డి కోరడం జరిగింది. సోమశిల హై కెనాల్ పూర్తి చేసి సాగునీరు తాగు నీరు అందించాలని నడికుడి కాళహస్తి రైల్వే లైన్ గతంలో తెలుగుదేశం పార్టీ మొదలు పెట్టిందని ఆ పనులు ఆగిపోయాయని వాటిని వెంటనే జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆనం కోరారు. వైద్యశాలను 250 పడకల వైద్యశాలగా ఆఫ్ గ్రేట్ చేయాలని అదేవిధంగా సోమశిల ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పనులు పూర్తిచేసి రైతాంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత తమపై ఉన్నదని ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో తెలియజేసిన పార్టీ విజయ దంకా మోగుతుందని ప్రతి ఒక్క ఓటరుకి న్యాయం జరుగుతుందని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు జనసేన పార్టీ నేతలు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా స్వామి అమ్మవార్ల కళ్యాణం

రాపూరు, ఏప్రిల్ 28 (శ్రీచక్ర) :

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, రాపూరు మండలం, పెంచలకోన క్షేత్రం నందు శనివారం సందర్భంగా ఉదయం గం.4.00 అభిషేకం,గం.10.30. కి కళ్యాణోత్సవం,మరియు సాయంత్రం గం.5.30. లకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారి కి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు,వేదపండితుల మంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్రధీపాలంకరణ సేవ(ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించడమైనది భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా,అన్నదానం మొదలగు కార్యక్రమాలు ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కే. వి. సాగర్ బాబు ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు.

చంద్రబాబును ఘన స్వాగతం పలికిన చంచల బాబు యాదవ్



ఉదయగిరి, ఏప్రిల్ 28 (శ్రీచక్ర) :

ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంచల బాబు యాదవ్ శనివారం నాడు ఆత్మకూరు నియోజకవర్గానికి ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు విచ్చేస్తున్న సందర్భంగా హెలిపాడ్ వద్ద కలిసి పుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్ధుల గెలుపు కోసం కృషి చేయాలని తెలియజేశారు.

మరింత సంక్షేమాన్ని అందించే జగనన్న మెనిఫెస్టో

- **ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి**
- **సంస్కరణలతోనే సత్ఫలితాలు**

సంగం, ఏప్రిల్ 28 (శ్రీచక్ర) :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెయ్యగలిగిందే చెబుతారని, చెప్పించే చేస్తారని, అందుకు అనుగుణంగా మరింత సంక్షేమాన్ని అందచనేలా మెనిఫెస్టోను ప్రజల కోసం విడుదల చేశారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. సంగం మండలం వెంగారెడ్డిపాళెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నూతన మెనిఫెస్టోను విడుదల చేసిన నేపథ్యంలో మీడియాతో మాట్లాడారు. వైఎస్ జగన్ మోహన్రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఆయన తీసుకొచ్చిన సంస్కరణలే సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం పేదరికాన్ని తగ్గుముఖం పట్టించేందుకు ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారని అన్నారు. ఐదు సంవత్సర కాలంలో జీడీపీలో రాష్ట్రం 14వ స్థానం నుంచి 4కు వచ్చిందని, పారిశ్రామికాభివృద్ధి, వ్యవసాయాభివృద్ధిలో 2వ స్థానంలో, ఈజ్ ఆఫ్ డూయింగ్ లో మొదటి స్థానంలో, డ్రాప్ అవుట్స్ నివారణతో కేరళతో సమానంగా ఉన్నామని అన్నారు. ఇంకా సంక్షేమాన్ని అధికంగా కొనసాగించేందుకు అమ్మఒడి పథకాన్ని రూ.15వేల నుంచి రూ.17 వేలు చేశారని, ద్వారా మహిళలకు రూ. లక్షల వరకు రుణాలు, పింఛను రెండు విడతల్లో రూ. 3300 వరకు పెంపు. నేతన్న నేస్తం రూ.1.20 లక్షల నుండి రూ.2.40 లక్షల వకరు పెంపు, కావు నేస్తం, వైఎస్సార్ చేయూత, ఈలీన నేస్తం, వాహన మిత్ర లాంటి పథకాలన్నింటిని ప్రస్తుతం అందచేస్తున్న సంక్షేమం రెండింతలు చేశారన్నారు. ముఖ్యంగా స్కిల్ డెవలప్ మెంట్ కింద ప్రత్యేక దృష్టి సారించి ప్రతి నియోజకవర్గంలో ఒక హబ్ ఏర్పాటు చేస్తామని చెప్పారని, ఆత్మకూరు నియోజకవర్గంలో హైలెవల్ కెనాల్ నిర్మాణం పూర్తి, వారంపేట ఇండస్ట్రియల్ పార్కులో పరిశ్రమలు ఏర్పాటు, బద్వేల్-కృష్ణపట్నం పోర్టు రోడ్డు నిర్మాణం ఇతర అభివృద్ధి పనులను పూర్తి చేసే విధంగా మాకు హామీ ఇచ్చారని, తప్పకుండా వచ్చే ఐదేళ్లలో పూర్తి చేయడం జరుగుతుందని వివరించారు. సంక్షేమం మరింతగా పెంచి అందించినే ఈ మెనిఫెస్టో ప్రజలందరి ఆకాంక్షలను పూర్తి చేసే విధంగా ఉంటుందని ఎమ్మెల్యే మేకపాటి పేర్కొన్నారు.

మారిన ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల తేదీలు

మే 24 నుండి జూన్3 వరకు పరీక్షల తేదీల మార్పు

హైదరాబాద్ : తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక ప్రకటన చేసింది. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల తేదీల్లో మార్పులు చేసింది ఇంటర్ బోర్డు. ముందుగా మే 24 నుండి జూన్ 1 వరకు ఉన్న పరీక్షల తేదీలను.. మే 24 నుండి జూన్3 వరకు పరీక్షల తేదీలను మార్చింది బోర్డు. మే 27న నల్లగొండ?ఖమ్మం?వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఉన్న నేపథ్యంలో ఈ మార్పులు చేసినట్లుగా తెలుస్తుంది. ఫస్టియర్, సెకండియర్ పరీక్షలు ఒకే రోజున నిర్వహిస్తారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ ఫస్ట్ ఈయర్ ఎగ్జామ్స్, మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 వరకు ఇంటర్ సెకండ్ ఈయర్ పరీక్షలు నిర్వహించనున్నట్లుగా ఇంటర్ బోర్డు తెలిపింది. సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. కాగా ఇటీవలే ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ పరీక్షల ఫలితాలు వెలువడ్డాయి. ఫస్టియర్ ఫలితాల్లో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలో టాప్ లోనిలవగా..సెకండియర్ రిజల్ట్ లో ములుగు జిల్లా అత్యధిక ఉత్తీర్ణతతో ఫస్ట్ ప్లేసులో నిలిచింది. ఫస్ట్ ఇయర్‌లో 60.01 శాతం ,సెకండియర్ లో 64.19 శాతం ఉత్తీర్ణత సాధించారు.

చెందోడు పంచాయతీ వాలంటీర్లు రాజీనామా

కోట, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

కోట మండలంలోని చెందోడు పంచాయితీ వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేయడం జరిగింది. ఈ సందర్భంగా కోట మండలంలోని చెందోడు పంచాయతీ పరిధిలో ఉన్న 11 మంది వాలంటీర్లు కోట ఎంపీడీవో శంకరయ్యకు రాజీనామా పత్రాలను అందజేశారు. అనంతరం వాలంటీర్లు మాట్లాడుతూ తమ పదవికి స్వచ్ఛందంగా రాజీనామా రాజీనామా చేశామని తెలిపారు. అదేవిధంగా స్థానిక ఎంపిడిఓ శంకరయ్య మాట్లాడుతూ మండలంలో అన్ని పంచాయితీలో 294 మంది వాలంటీర్లు ఉండగా ఇప్పటివరకు 104 మంది వాలంటీర్లు రాజీనామా పత్రాలను ఎంపీడీవో కార్యాలయంలో తమకు అందజేసినట్లు తెలిపారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్డీఏ కూటమిని గెలిపించాలి

- **గూడూరు నగర బిజెపి అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు**

గూడూరు రూరల్, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

భారతదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు, దేశ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన ఎన్డీఏ కూటమిని గెలిపించాలని గూడూరు నగర బిజెపి అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు కోరారు. శనివారం గూడూరు నగర బిజెపి అధ్యక్షులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో , బిజెపి నాయకులతో కలిసి గూడూరు రెండో పట్టణ నర్సింగరావుపేట, సున్నపుపబట్టి వీధి, ఎస్ ఆర్ ఏ సినిమా హాల్ సెంటర్లో గడపగడపకు ఎన్నికల ప్రచారం చేపట్టి ప్రధాని నరేంద్ర మోడీ అమలపరిచిన సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. అనంతరం నగర అధ్యక్షులు మాట్లాడుతూ మే నెల 13వ తేదీ జరగబోవు ఎన్నికలలో ఎన్డీఏ కూటమి బలపరిచిన తిరుపతి పార్లమెంటు అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద రావు గుర్తు కమలం మీద, అదే విధముగా ఎన్డీఏ కూటమి బలపరిచిన గూడూరు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి పాశింసునీల్ కుమార్ గుర్తు సైకిల్ మీద ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరారు. ఎన్డీఏ కూటమి అయిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలుపుతారని హామీ ఇచ్చారు. అదేవిధంగా గూడూరు పట్టణ శివారులోని గాంధీ నగర్‌లో గూడూరు టౌన్ బిజెపి ఉపాధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జి జీవి నాయుడు ఆధ్వర్యంలో గూడూరు టౌన్ గాంధీనగర్లో, ఇందిరమ్మ కాలనీలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎన్డీఏ కూటమి బలపరిచిన తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి వెలగపల్లివరప్రసాద రావును, గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న పాశం సునీల్ కుమార్ లను భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో టౌన్ ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాసరావు, ఆల్ ఇండియా బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యువ బిజెపి నాయకులు మధిర సునీల్ కుమార్, గూడూరు టౌన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు కటికలు సురేష్, ఉపాధ్యక్షులు రావుల శీనయ్య గౌడ్, టౌన్ కార్యదర్శులు గుంజి ప్రేమ్ సుందర్, చిట్టి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలలో సారధి జగన్మోహన్ రెడ్డి పట్ల పెరుగుతున్న ఆదరణ

గూడూరు రూరల్, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

నవరత్నాలు. సంక్షేమ పథకాల రథసారథి. వైయస్ జగన్మోహన్ రెడ్డి కి రోజురోజుకు ప్రజలలో ఆదరణ పెరుగుతుంది .ఎన్నికలలో ప్రచారంలో భాగంగా శనివారం రాబోయే ఎన్నికల్లో మీ ఇంటి బిడ్డ జగన్మోహన్ రెడ్డి,ని గెలిపించాలని ఎమ్మెల్యేగా మేరీగా మురళి కుమారులు రేవంత్ చక్రవర్తి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గూడూరు పట్టణంలోని 24వార్డు ఇందిరా నగర్ టర్నింగ్ నందు ప్రచారం నిర్వహించారు గడపగడపకు వెళ్లి వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి వారికి స్వాగతం పలికారు. రేవంత్ చక్రవర్తి, మాట్లాడుతూ మా నాన్న మేరీగ మురళిని జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేశారని ప్రజలందరూ మీ ఇంటి బిడ్డగా జగన్మోహన్ రెడ్డిని మేరీగా మురళిని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు కుల మతాలకతీతంగా సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు ఈ కార్యక్రమంలో నాయకులు వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు తిరుపతి జిల్లా బీసీ సెల్ కన్వీనర్ బట్ట గోపి యాదవ్. మాజీ కౌన్సిలర్ నర్సన,, యూత్ ప్రెసిడెంట్ వినోద్,శ్రీనాథ్, మురళి,,సుబ్రహ్మణ్యం,, శ్రీనివాసులు రెడ్డి,,పూర్ణ,,సురేష్ ఇసల్ల, బాల, తిరుమల సురేష్ పాల్గొన్నారు.

దుత్తలూరు మండలంలో..

వైసీపీకి బిగ్ షాక్..!

- **బొందల రఘురామి రెడ్డి ఆధ్వర్యంలో 50 కుటుంబాలు వైసిపిని వీడి టీడీపీలోకి చేరిక..!**
- **ఉదయగిరి నియోజకవర్గంలో ఫ్యాన్ కు ఉక్క పోత దూసుకుపోతున్న సైకిల్ !**
- **మాజీ ఎమ్మెల్యే కంభం సారధ్యంలో సైకిల్ స్పీడ్ పెంచుతున్న కాకర్ల..!**

దుత్తలూరు, ఏప్రిల్ 28 (శ్రీచక్ర) :

దుత్తలూరు మండలంలో సైకిల్ వేగానికి ఫ్యాన్ తిరగను అంటుంది. దీంతో ఫ్యాన్ గాలి కి ఉక్క పోత మొదలైంది. వైసీపీ పార్టీలో బలమైన నాయకులు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. గత వారంలో దుత్తలూరు మండలం బండ కింద పల్లి గ్రామం మూకుమ్మడిగా తెలుగుదేశం పార్టీలో చేరింది. దుత్తలూరు మండల కేంద్రంలోని బొందల రఘురామి రెడ్డి వర్గం మూకుమ్మడిగా వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. శుక్రవారం నాడు రాత్రి జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం మండల నాయకత్వంలో బొందల రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి సారథ్యంలో ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో రఘురామిరెడ్డి వర్గం సుమారు 50 కుటుంబాలు వైసిపి నీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ కాకర్ల సురేష్ కంభం విజయరామిరెడ్డి లు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాధారంగా పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బొందల రఘురామి రెడ్డి మాట్లాడుతూ మేకపాటి కుటుంబం రాజుల పాలన చేస్తుందని పార్టీ కోసం ఎంత కష్టపడినా చెప్పుడు మాటలకు ప్రాధాన్యత ఇచ్చి పార్టీ కోసం పనిచేసే వారిని అవమానాలకు గురి చేస్తున్నారన్నారు. 40 సంవత్సరాలుగా మెట్ట ప్రాంతానికి వారు చేసింది శూన్యం అన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని ఇంత వరకు నెరవేర్చలేదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఇసుక మైనింగ్ మద్యం ద్వారా వేలకోట్ల రూపాయలు సంపాదిస్తూ ప్రజల నెత్తిన భారం మోపుతున్నారు అన్నారు. రాష్ట్రం అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా తయారైంది అన్నారు. రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రస్తుతం పాలిస్తున్న పాలకులు గత 40 సంవత్సరాలుగా సాగు త్రాగునీరు అందిస్తామని కల్లబొల్లి మాటలు చెబుతున్నారే తప్ప ఆచరణ లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టిడిపి ప్రభుత్వంలో 24 వేల కిలోమీటర్లు రోడ్లు వేస్తే ప్రస్తుత ప్రభుత్వంలో 1000 కిలోమీటర్లు రోడ్లు వేసిన పాపాన కూడా పోలేదన్నారు. సంక్షేమం పేరుతో బటన్ నొక్కుతున్న జగన్ పది రూపాయలు ఇచ్చి ?100 లాగుతున్నారు అన్నారు. పరిశ్రమలో రాష్ట్రంలోకి రావాలంటే భయపడుతున్నారన్నారు. యువతకు ఉద్యోగాలు లేక పక్క రాష్ట్రాలకు వలసలు వెళుతున్నారు. వీటన్నిటిని నివారించాలన్న రాజధాని నిర్మాణం జరగాలన్న నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ కాకర్ల ట్రస్ట్ ను ఏర్పాటు చేసి నియోజకవర్గ వ్యాప్తంగా సంజీవిని ఆరోగ్య రథం ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందిస్తూ అభాగ్యులను ఆదుకుంటూ పెళ్లి కానుకలు ఇస్తూ ఆడపడుచులకు ఉపాధి కల్పిస్తూ బడుగు జీవులకు తోడుగా నిలుస్తూ విస్తృత సేవలు అందిస్తున్నారు అన్నారు. అదేవిధంగా ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అమృత ధార పేరుతో ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతాలలో సొంత నిధులతో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి ఎంతోమంది ఆరోగ్యాలను కాపాడుతున్న దాతగా పేరున్న వీరిద్దరూ తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేయడం గర్వకారణం అన్నారు. అందుచేత ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ని అదేవిధంగా నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో నియోజకవర్గ ప్రజలు గెలిపించాలని అభ్యర్థించారు. రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి తెలుగుదేశాన్ని గెలిపించి నారా చంద్రబాబు నాయుడు ను తిరిగి ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు.

వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన వారు..

శిముని హజరత్ రెడ్డి కల్లగుంట మధుసూదన్ రెడ్డి కల్లగుంట నారాయణరెడ్డి కల్లగుంట వెంకటేశ్వర రెడ్డి కల్లగుంట శ్రీనివాసులు రెడ్డి కల్లగుంట సుబ్బారెడ్డి కల్లగుంట రమణారెడ్డి కల్లగుంట వెంకటరెడ్డి సూరే కృష్ణారెడ్డి శిముని చిన్న హజరత్ రెడ్డి శిముని రెండో హాజరత్ రెడ్డి శిమునిమూడవ హజరత్ రెడ్డి వాసుపల్లి అంజిరెడ్డి వాసుపల్లి వెంకట నరసారెడ్డి తదితరులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.

కరువు సీమను సిరుల సీమగా మార్చేందుకే వచ్చా..!

- **ఎన్నికల రణరంగంలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశాన్ని గెలిపించండి..!**
- **యుద్ధ వీరుడు గా మీ ముందుకు వచ్చా.. వీర సైనికులుగా సంసిద్ధం కండి..!**
- **రాక్షసులకు దేవతలకు జరిగే యుద్ధంలో దేవతలకు మద్దతు ఇవ్వండి, నియోజకవర్గ అభివృద్ధిని కోరుకోండి..!**
- **పల్లె జనంకు పిలుపునిచ్చిన ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్..!**

ఉదయగిరి/కొండాపురం, ఏప్రిల్ 28 (శ్రీచక్ర) :

కరువు సీమను సిరుల సీమగా మార్చేందుకే వెల్లలుదాటి, విలాసవంతమైన జీవితాన్ని వదులుకొని భరతమాత బిడ్డగా పుణ్యభూమి అయిన ఉదయగిరి నియోజకవర్గం కోసం జీవితాన్ని అంకితం చేసేందుకే వచ్చానని, మే13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశాన్ని గెలిపిస్తే ఉదయగిరిని సిరుల గిరిగా మారుస్తానని పల్లె ప్రాంత ప్రజలకు పిలుపునిస్తూ పల్లె పల్లెకు కాకర్ల కార్యక్రమాన్ని కొండాపురం మండల టిడిపి నాయకత్వంలో విజయవంతంగా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ నిర్వహించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండాపురం మండలం చల్లగిరగలా గరిమినపెంట కోయవారిపల్లి చల్ల వారి పల్లి ఇసుక దామెర్ల కె.వి.ఆర్ కాలనీ పొట్టి పల్లి టి యర్రబల్లి మన్నం వారి పల్లి చింతల దేవి మరియు ఎస్సీ ఎస్టీ కాలనీలలో పల్లె పల్లెకు కాకర్ల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పల్లె జనం కాకర్ల కోసం ఎర్రటి ఎండను సైతం లెక్కచేయక ఆయన వెంట నడిచారు. ప్రతి గ్రామంలో అపూర్వ స్వాగతం పలికారు. కాకర్ల సురేష్ ప్రవీణ దంపతులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. దంపతులిద్దరూ పల్లె జనానికి చేతులు జోడించి నమస్కారం చేస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని వేడుకున్నారు. అవ్వ తాతలను వద్ద ఆశీర్వాదాలు అందుకున్నారు. ఆడపడుచులను ఆప్యాయంగా పలకరించారు. అన్నదమ్ములను అక్కున చేర్చుకుని త్వరలోనే మీ కష్టాలు తీరుతాయని అభయమిచ్చారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పల్లె జనం పూల వర్షం కురిపిస్తూ బాణాసంచాలు కాలుస్తూ, బ్యాండ్ మేళాలతో స్వాగతాలు పలికారు. ఎర్రటి ఎండలో ప్రచారం చేస్తున్న దంపతులకు జననీరాజనాలు, మంత్రముగ్ధులను చేశాయి. ఎక్కడికి వెళ్ళినా ఒకటే మాట ఒకటే బాట అదే సైకిల్ గుర్తుకు ఓటు వేస్తాం తెలుగుదేశాన్ని గెలిపిస్తాం అనే నినాదాలె వినిపించాయి. పల్లె పల్లెకు కాకర్ల కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి అనసూయమ్మ దంపతులు పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి తెలుగుదేశాన్ని గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజాసేవకులైన కాకర్ల సురేష్ ,వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని గెలిపించి అభివృద్ధిని కోరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ మే 13న జరగనున్న ఎన్నికల రణరంగంలో సైకిల్ గుర్తుపై మీ పవిత్రమైన ఓటు వేసి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కాకర్ల సురేష్ అనే నన్ను నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు. గత 40 సంవత్సరాలుగా మెట్ట ప్రాంతంలో మార్పు లేకుండా అలాగే ఉందని, ఉదయగిరి నియోజకవర్గం దశ దిశ మార్చేందుకు వచ్చానని, అమెరికాలో లేని సంపాదన, మెట్టలో లేదని, దోచుకుని దాచుకునేందుకు రాలేదని, కష్టపడి సంపాదించిన సొమ్మును పుణ్యభూమికి ఖర్చు పెట్టాలన్న ఉద్దేశంతో వచ్చానని ఆశీర్వదించాలని వేడుకున్నారు. ఎన్నికల సంగ్రామంలో యుద్ధ వీరుడు గా మీ ముందుకు వచ్చానని వీర సైనికులుగా తిలకం దిద్ది ముందుకు నడిపించాలని కోరారు. గత ఐదు సంవత్సరాలుగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి రాజారెడ్డి రాజ్యాంగం నడుపుతూ కొత్త కొత్త జీవోలను అమలు పరుస్తూ.రాక్షస పాలన అందిస్తూ పేదల రక్తం త్రాగుతున్న జగన్ మోసం రెడ్డిని ఇంటికి పంపించాలన్నారు. మద్య పాన నిషేధం చేస్తానని చీఫ్ నిక్కర్ అధిక ధరలకు విక్రయించి ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుతూ మద్యం ప్రియుల వద్ద ఐదు సంవత్సరాల కాలంలో 2,50,000 మేర వసూలు చేశారన్నారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ తెలుగుదేశం అని నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందడంతో పాటు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయి అన్నారు.గత సంవత్సరం కాలంగా నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఏమి సాధించారో చెప్పాలన్నారు. వేసవికాలంలో పల్లె జనానికి త్రాగేందుకు నీరు కూడా ఇవ్వలేకపోయారన్నారు. ప్రజలు పడుతున్న కష్టాలు చూస్తే కళ్ల వెంట నీరు పడుతుంది అన్నారు. దయనీయ స్థితిలో ప్రజలు జీవిస్తున్నారు. గత సంవత్సరం కాలంగా ఏమి చేయలేని రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి ఏమీ సాధిస్తారు అన్నారు. రెండు సంవత్సరాలు కాలంగా నేను చేసిన సేవలు ప్రజలందరికీ తెలుసు అన్నారు. కనుక రాక్షసులకు దేవతలకు జరిగే యుద్ధంలో దేవతలకు మద్దతును ఇచ్చి నియోజకవర్గ అభివృద్ధిని కోరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొబ్బూరి వెంగళరావు. మండల కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకారం జిల్లా అధికార ప్రతినిధి యారం కృష్ణయ్య క్లస్టర్ ఇంచార్జ్ చెరుకూరి వెంకటాద్రి కొండాపురం ఇంచార్జ్ కామేపల్లి సుబ్బారావు మాజీ జెడ్పిటిసి సభ్యులు దామా మహేశ్వరరావు బొట్లగుంట్ల హరిబాబు వల్లూరు వెంకటేశ్వర్లు చాగంటి కృష్ణ గంటా నరసింహులు పోలినేని రమేష్ వేములపాటి మణి హరిబాబు గోపిశెట్టి విజయ గద్దె రాగయ్య గద్దె రామకృష్ణ ఎం త్రిమూర్తి ఆకుల వెంకట్ తిరుమల వాసు వెంకటేశ్వర్లు కృష్ణ కరేటి మాధవ సుబ్రహ్మణ్యం కే రోశి రెడ్డి చైతన్య హేమంత్ పి శ్రీనివాసులు చెరుకూరి శేషయ్య చెరుకూరు సురేష్ బాదుల్లా కుంకు రామచంద్రయ్య రామ్మోహన్ అల్లిక మధు జనసేన అధ్యక్షులు ఆకుల వెంకట్ మొగల పెద్ద కాశిం పాల మాలాద్రి వింజమూరు శ్రీనివాసులు గద్దె రాఘవయ్య ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకు ప్రసాద్ బిజెపి మండల అధ్యక్షుడు మాలిపాటి మల్లికార్జున మాలకొండయ్య వీ బ్రహ్మయ్య గంటా శ్రీనివాసులు నల్లదాల శ్రీను దొడ్డా చిన్నరాగయ్య ఏడుకొండలు మల్లె శ్రీను లింగాల లక్ష్మారెడ్డి ఎలిక తిరుపాలు కంచుపాటి రత్తయ్య కంచుపాటి రమణయ్య కంచుపాటి నాగేశ్వరమ్మ చెన్నుపాటి శ్రీనివాసులు కోయి తిరుపతయ్య కోయి గోపీచంద్ భాషం కొండయ్య గోపాల్ అన్నెం సుబ్బారెడ్డి ఇరగల ఇంద్రసేనారెడ్డి కొండా వాసు మధురెడ్డి శ్రీనివాసులురెడ్డి ఏ వెంకటేశ్వర్లు ఏ రాజేష్ గద్దె మాధవరావు వెంకటరమణ దగడ మాలకొండ రెడ్డి ఎస్ కె రసూల్ వి అనిల్ ఎం మాలకొండయ్య ఎం శివాజీ గందవరపు మాల్యాద్రి వెలుగోటి కొండయ్య వెలుగోటి రాజయ్య పెద్దిరెడ్డి రమణారెడ్డి ఎం స్వామిదాసు చెన్నుబోయిన నరసింహారావు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రాబోయే కాలంలో టిడిపిదే భవిష్యత్తు

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

రాబోయే కాలంలో టిడిపిదే భవిష్యత్తు అని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పెద్దశెట్టిపల్లె పంచాయితీ నరసింహాపురంలో గత పంచాయితీ ఎన్నికలలో వైసిపి నుండి సర్పంచ్ గా పోటి చేసిన చౌడం చిన్న సుబ్బారాయుడు 30 కుటుంబాలతో కలిసి తెలుగుదేశంపార్టీలోకి చేరారు. వారందరిని ఆయన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రధాన నాయకులు మూపురు నాగరాజు సూరి సుబ్బారాయుడు వెంకటేష్ శ్రీరాములు వంకమ్ రామమోహన్ చిమ్మని శ్రీరాములు యజ్ఞం బాబు ఖమ్మం వాసు చౌడం సత్యనారాయణ వెంకటేష్ రామసుబ్బయ్య తదితరులు వున్నారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ టిడిపి నాయకుడు చంద్రబాబు అభివృద్ధి పట్ల విజన్ వున్న నాయకుడని, ప్రజలు కూడా రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి వైపే మొగ్గ చూపుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మార్తల లక్ష్మిరెడ్డి నాయకులు వద్దిబాలుడు అమీర్ ఘంటశాల వెంకటేశ్వర్లు బేపారి గౌస్ పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేద్దాం

- అభివృద్ధిని కొనసాగిద్దాం

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిని కొనసాగించాలని రాచమల్లు కుమార్తె పల్లవి ప్రజలను కోరారు. శనివారం ఆమె 26 వ వార్డులో వైసీపీ కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి, ప్రొద్దుటూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13 2024 వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కడప పార్లమెంట్ అభ్యర్థిగా వైయస్.అవినాష్ రెడ్డికి, మరియు ప్రొద్దుటూరు శాసనసభ అభ్యర్థిగా రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డికి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి,వేయించిన అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. జగనన్న అందించిన సంక్షేమ పథకాలను మరియు రాచమల్లు గారు ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన తీరును వివరించారు.

అలయన్స్ సేవలు విస్తృత పరచాలి : డాక్టర్ చప్పిడి

- అలయన్స్ 106వ గవర్నర్‌గా శ్రీనివాసరావు

ASSOCIATION OF ALLIANCE CLUBS INTERNATIONAL
DISTRICT - 106
2024-2025
CORE COMMITTEE MEE

ASSOCIATION OF ALLIANCE CLUBS INTERNATIONAL
CORE COMMITTEE MEE

రామచంద్రపురం, ఏప్రిల్27(శ్రీచక్ర) :

అలయన్స్ సేవలు విస్తృత పరచాలని గ్రామ స్థాయిలో కూడా మంచి సేవలు అందించాలని అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్ పర్సన్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. రాజమండ్రి వైశ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన డిస్ట్రిక్ట్ కోర్ కమిటీ సమావేశంలో డాక్టర్ వెంకటేశ్వరరావు ప్రసంగించారు. జిల్లా గవర్నర్ అలై వనం శ్రీనివాస్ క్యాబినెట్ సభ్యుల్ని ప్రకటించారు. క్యాబినెట్ జిల్లా కార్యదర్శిగా అలై కిరణ్ కుమార్, కోశాధికారిగా జె. కృష్ణ ప్రసాద్ జిల్లా పి ఆర్ వొ గా అలై దిలీప్ కుమార్ సదనాని, జి ఏ ఆర్ గా అలై చెక్క త్రినాధ్ రీజియన్ చైర్ పర్సన్స్ గా అలై యమ్.దుర్గా సుభద్ర, అలై జి. మాధవి లత, అలై మాధవ రావు జోన్ ఛైర్పర్సన్సగా అలై ముద్దన వెంకటేష్ అలై నాగేంద్ర, అలై రజని గౌరి, అలై ప్రసన్న లక్ష్మి, అలై పద్మలత, మెర్లో డిసిలుగా అలై శ్రీకన్య, అలై లీల, అలై సింగంశెట్టి పద్మ, అలై అడప వరప్రసాద్, అలై సాయి సుధ, అలై కరగాని వరలక్ష్మి అలాగే ఇతర డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్ లను కాబినెట్ మెంబెర్స్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ అలై మాటూరు శిరీష, పూర్వపు డిస్ట్రిక్ట్ గవర్నర్లు అలై టి. వి. వరలక్ష్మి, అలై కొయ్యన కుమారి, జిల్లా ఉప గవర్నర్ అలై కె. వి. వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. 106 జిల్లా కు 2024-25 సంబందించిన డిస్ట్రిక్ట్ లోగోను ఈసందర్భంగా ఆవిష్కరించారు..

వైసీపీ అవినీతి కోటలు బద్దలు కొడుతున్నాం రాష్ట్రంలో ప్రభుత్వం మారభోతోంది!

- ద్రాక్షారామంలో వారాహి విజయభేరి సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జోస్యం
- కూటమి అభ్యర్థులను గెలిపించండి మీకు అండగా నేనుంటా నంటూ పవన్ భరోసా
- వైసీపీకి ఓటేస్తే రాష్ట్ర భవిష్యత్ అందకారమే
- పొత్తుదర్మంలో రామచంద్రపురం సీటు త్యాగం చేయాల్సివచ్చింది
- మనం రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో పోటి చేసినట్లే

రామచంద్రపురం, ఏప్రిల్27(శ్రీచక్ర) :

త్వరలో రాష్ట్రంలో ప్రభుత్వం మారభోతోందని ,వైసిపి అవినీతి కోటలు బద్దలు కొడదామంట్టూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆవేశంగా ఊగిపోతూ జోస్యం చెప్పారు .రామచంద్రపురం నియోజకవర్గం ద్రాక్షారామంలో బోస్ బొమ్మ సెంటర్లో ఏర్పాటు చేసిన వారాహి విజయభేరి బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కులాలను కలపాలని సమాజాన్ని విచ్ఛిన్నం చేయకూడదని అలాంటి కులాల రాజకీయా లను జనసైన వ్యతిరేకిస్తుందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఉపాధికి తావు లేకుండా పోయిందని రాష్ట్రంలో వలసలు ఎక్కువయ్యాయని ,సంపద వైసీపీకి కష్టాలు మనకా అంటూ దుయ్యబట్టారు. .మీకష్టాలు,న్నీళ్లు తుడవడాని ,కార్మిక వర్గానికి, మహిళలకు నేను అండగా ఉంటానని పవన్ భరోసా ఇచ్చారు. ఇవన్నీ తీర్చే ప్రభుత్వం త్వరలోనే రానున్నదని అన్నారు.రామచంద్రపురం జనసేనకే కేటాయించాలని పొత్తుదర్మంలో బాగంగా రామచంద్రపురం నియోజకవర్గాన్ని టీడీపీ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని అయినా టిడిపి, బిజెపి జనసేన రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో పోటిచేసినట్లేనని ,దీంతో కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక్కడ మాట్లాడేందుకు కేవలం 10 నిమిషాలే సమయం ఉందని అందువల్ల ఎక్కువగా మాట్లాడ లేకపోతున్నానని అన్నారు.మరోసారి అవకాశం ఉంటే వచ్చేటప్పుడు అన్ని విషయాలు చర్చించు కుందాం అని ఆయన అన్నారు. అనంతరం అభ్యర్థులు వాసంశెట్టి సుభాష్, ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాధూర్నా, మండపేట టిడిపి అభ్యర్థి జోగేశ్వరరావును ఆయన పరిచయం చేసి అందరూ ఐకమత్యంగా ఎన్డీయే కూటమి అభ్యర్థులు గెలుపు కోసం పాటుపడదామని పవన్ కళ్యాణ్ అన్నారు. అయితే సాయంత్రం 7గంటలకు రావాల్సిన పవన్ కళ్యాణ్ అనివార్య కారణాల రీత్యా రాత్రి 9.50 నిమిషాలుకు ద్రాక్షారామంలో వేదికవద్దకు చేరుకోగా వేలాదిమంది కూటమి జనసేన, టీడీపీ, బిజెపి పార్టీల శ్రేణులు ,అభిమానులు,ముఖ్యంగా పవన్ కళ్యాణ్ రాకకోసం యువత బారీర్యాలీ తో తరలిరావడంతో కిక్కిరిసిన జన సందోహం మధ్య జరిగిన ఈ బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ కు 9 నిమిషాలు మాత్రమే మాట్లాడి ఒక్క నిమిషం ముందుగానే ముగించారు. దీంతో పవన్ అభిమానులు కొంత నిరాశకు గురయ్యారయినా ద్రాక్షారామంలో వారాహి విజయభేరీ బారీ భహిరంగ సభ విజయవంత మైయ్యింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జు ,పోలిశెట్టి చంద్రశేఖర్,వేగుళ్ళ లీలాకకష్ట , నియోజకవర్గ తెలుగు యువత అద్యక్షులు చింతపల్లి అర్జున్, జనసేన కాజులూరు మండల యువత అద్యక్షులు కూనపరెడ్డి శివకృష్ట ,టిడిపి నాయకులు రేవు శ్రీను, ఆక్కల ఎశ్వంత్ రాయ్, సుజల జయకృష్ణ రంగారావు, చిక్కాల దొరబాబు, ఉమ్మడి కూటమి పార్టీల శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

చల్లా మహేష్ యాదవ్ చల్లా పావని యాదవ్ దంపతుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండ్ వద్ద చల్లా మహేష్ యాదవ్ చల్లా పావని యాదవ్ దంపతుల ఆధ్వర్యంలో శనివారం సందర్భంగా అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 1000 మందికి కేసరి, గ్రైస్, దాల్చా, పెరుగన్నం, ఊరగాయ పచ్చడి, ప్రజలకు అందజేశారు. అన్నదానం భగవత్ స్వరూపమని చల్లా మహేష్ యాదవ్ తెలిపారు. పొద్దుటూరు పట్టణానికి వచ్చే ప్రజలకు, నిరుపేదలకు, నిరాశ్రయులకు, పాదాచారులకు వారికి తోచిన సహాయం చేయాలని ఆలోచనతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కదిరి సంజీవ, రమణ, శివ, ఈశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో యువతకు భవిష్యత్తు లేకుండా చేసిన వైసిపి

NDA Chargesheet

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

రాష్ట్రంలో యువతకు భవిష్యత్తు లేకుండా చేసిన వైసీపీ అని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని అన్నారు. శనివారం ఆయన స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అయిదేళ్ల జగన్ పాలనలో జరిగిన అరాచకాలపై ఛార్జ్ షిట్ విడుదల చేశామన్నారు. వివేక హత్య కేసులో అవినాష్ రెడ్డీ ని సీబీఐ అధికారులు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. వివేక హత్య కేసులో హంతకులను కాపాడుతున్న జగన్ ప్రభుతానికి ఇదే చివరి ఎన్నికలని తెలిపారు. సొంత చెల్లే జగన్ పై వ్యతిరేకంగా ప్రచారం చేస్తుందన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా 1వ తారీఖున పింఛన్ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మంచి శివకుమార్, బిజెపి నాయకులు కోనేటి కృష్ణ ప్రదీప్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

క్రైస్తవ సమాజం మద్దతు షర్మిలమ్మకే

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 27 (శ్రీచక్ర) :

కాంగ్రెస్ పార్టీ తరపున కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ షర్మిలకు క్రైస్తవ సమాజం మద్దతు షర్మిలమ్మకేనని జిల్లా ఇండిపెండెంట్ ఫాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెం విజయభాస్కర్ తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ క్రైస్తవుల కోసం వైసీపీ పాలనలో ఒరిగిందేమీ లేదన్నారు. మణిపూర్ ఘటనను జగన్, చంద్రబాబు ఖండించకపోవడం దారుణమన్నారు. బిజెపి గెలిస్తే క్రైస్తవ మైనారిటీలకు, ముస్లిం మైనారిటీలకు ప్రయోజనం వుండదని, ఏపిలో బిజెపి అంటే బాబు, జగన్, పవన్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో క్రైస్తవులకు అనేక పథకాలు అందించారని, వాటిని కొనసాగించడంలో జగన్ పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. కావున అన్ని వర్గాల ప్రజల ప్రయోజనం కోసం సెక్యులర్ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ నే గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ తరపున కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ షర్మిల తన యాత్ర లో క్రైస్తవుల కోసం మాట్లాడుతున్నారని, అదే విధంగా ఆమె ఎంపీగా గెలిస్తే క్రైస్తవుల సమస్యలను పార్లమెంట్ లో ప్రస్తావిస్తారని వివరించారు. కావున ఆమెను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య, జిల్లా ఇండిపెండెంట్ ఫాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు లాజర్, కిషోర్, రాజేష్, డేవిడ్, ప్రభుదాస్, ఇమ్మానుయేలు, రాజ్, జాన్, పాల్, ప్రేమ్, చంద్రపాల్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కుందూరులో కుల బహిస్కరణ వివాదం పరిస్కారం !

- ఉన్నతాధికారుల విచారణతో సమసిన వివాదం

రామచంద్రపురం, ఏప్రిల్27(శ్రీచక్ర) :

కుందూరులో కులబహిస్కరణ వివాదంపై ప్రభుత్వం యంత్రాంగం స్పందించడంతో వివాద పరిస్కారం అయ్యింది.దీంతో గ్రామంలో రామాలయం వద్ద శనివారం గంగవరం మండల తహసిల్దార్, గంగవరం ఎస్సై ,గంగవరం మండల విద్యాశాఖ అధికారి సమక్షంలో కుందూరు రైల్వే కాలనీలో ఇళ్ళ రమణ కుల బహిష్కరణ పై విచారణ నిర్వహించారు. విచారణ అధికారులు తరలి వెళ్ళారు దీంతో పిర్యాదు దారులతోపాటు , వెలి వేసిన వారు ఇరువర్గాలను పిలవడంతో విషయం బహిరంగా చర్చించారు .దీంతో వాదనలు విన్న అధికారులు ఇటువంటి ఘటనలు గ్రామంలో ఇక మీదట జరిగితే సహించేది లేదని మండల తహసిల్దార్,గంగవరం ఎస్సై, మండల విద్యాశాఖ అధికారి హెచ్చరించారు.కుందూరు గ్రామ శెట్టిబలిజ పెద్దలు ఇళ్ళ రమణను రామాలయంలో తీసుకెళ్లి జరిగిన వివాదంపై క్షమాపణలు చెప్పించి ఇరువురు ని చేయో చేయి కలిపించడతో సమస్య పరిష్కారానికిని పులిస్టాప్ పెట్టారు. దీంతో ఇకమీదట ఎప్పుడైనా గ్రామంలో ఎవిషయంలోనైనా అంలరితో సమానంగా పాలం పంచు కోవచ్చని పెద్దలు ఇక్కడ కు హాజరై అదికారులు సమక్షంలో తెలిపారు . ఇరువురు రాజీ పడటం ద్వారా సమస్య పరిష్కారమైంది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పీ డీ ఎస్ యూ నాయకులు బి. సిద్ధూ, జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి డైరెక్టర్ బత్తుల అప్పారావు, మాజీ సర్పచ్ పంపన సుబ్బారావు, కుందూరు గ్రామ సర్పచ్ పంపన సత్యానందం, విలేకర్లు, తహసిల్దార్ వారి, పోలీస్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ!

- జిల్లాలో 1644 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్
- రామచంద్రపురంలో 239పోలింగ్ కేంద్రాలు
- 36 వేల మంది యువ ఓటర్లు
- ప్రతీ పోలింగ్ కేంద్రంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు
- కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

రామచంద్రపురం, ఏప్రిల్27(శ్రీచక్ర) :

పారదర్శకంగా స్వేచ్ఛాయుత వాతావారణంలో నిష్పక్షపాతంగా 2024-సాధారణ ఎన్నికలుర నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ సజా వుగా నిర్వహించేందుకు ఎన్నికల విధులలో నిమగ్నమై వున్న అధికా రులు బాధ్యతతో పనిచేయాలన్నా రు లోక్సభ, శాసనసభ సాధా రణ ఎన్నికలను పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావారణంలో నిర్వహించేందుకు అధికారులు బాధ్యతతో పనిచేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ , వీడియో బృందాలుతో పాటుగా మిగిలిన బృందాల్లోని ఉద్యోగులందరూ పోలీస్ అధికారు ల సమన్వయంతో అక్రమ మద్యం నగదు అక్రమ రవాణా గిఫ్ట్ ఆర్టికల్స్ రవాణాను పూర్తిగా అరికట్టాలన్నా రు. జిల్లాలో 1644 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరుగనున్నాయని, రామచంద్రపురం అసెంబ్లీ నియోజ కవర్గంలో 239, ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గంలో 268, అమలాపురం అసెంబ్లీ నియోజక వర్గంలో 235, రాజోలు నియోజక వర్గం లో 205, పి గన్నవరంలో 212, కొత్తపేటలో 262, మండపేట అసెంబ్లీ నియోజకవర్గం లో 223 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన చేశామని ప్రతి పోలింగ్ కేంద్రం లో తప్పనిసరిక్గా కనీస సౌకర్యాలు ఉండేటట్లు చర్యలు తీసుకున్నామ న్నారు జిల్లాలో 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు 8,343 మంది వరకు ఉన్నారని, దివ్యాంగులు 25,998 , యువ ఓటర్లు.36,వేల మంది వరకు ఉన్నారన్నారు వెబ్ కాస్టింగ్, అభ్యర్థి ఖర్చు వివరాలు నమోదు తో పాటు గా, ఎలక్ట్రానిక్ మీడియా సర్టిఫి కేషన్ మానిటరింగ్ సిస్టం పనిచేస్తో%శీ%దన్నారు. సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలలో ప్రచారం చేస్తున్న ప్రతి అభ్యర్థి యొక్క అడ్వర్టై జ్మెంట్, పెయిడ్ ఆర్టికల్స్ వార్తలను గమనించాలన్నారు. ప్రతి అధికారి ఎన్నికల నియామాలు కచ్చితంగా పాటించాలన్నారు ఎన్నికలు పారదర్శకంగా నిర్వహిం చేందుకు పక్కా ప్రణాళికతో సిద్ధంగా ఉన్నామన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన ఘట్టాలు ముగిసాయన్నారు ఉపసంహరణ, ఈనెల 29 తో ముగుస్తుందన్నారు. మే 13న నిర్వహించే పోలింగ్, జూన్ 4న నిర్వహించే కౌంటింగ్కు నిర్దిష్ట ప్రణాళికతో సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ జూన్ 6 తేదీతో ముగియనున్నదన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, నియమావళిని ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. రాజకీయ పార్టీలు, ర్యాలీ ప్రచారానికి సకాలం లోనే అనుమతులు మంజూరు చేస్తున్నా మన్నారు. ప్రచార ఖర్చును పోటీలో ఉన్న అభ్యర్థుల ఖర్చుల ఖాతాలో జమ చేయడం జరుగుతో%శీ%దన్నారు.

అభివృద్ధి సంక్షేమం టీడీపీ తోనేసాధ్యం!

- ఎన్డీయే కూటమి అభ్యర్థి సుభాష్
- వైసీపీని వీడి టీడీపీలో చేరిన అండ్రంగి సర్పంచ్ నాగ సుజాత
- కాజులూరు మండలంలో సుభాష్ ఎన్నికల ప్రచారం

రామచంద్రపురం, ఏప్రిల్27(శ్రీచక్ర) :

అభివృద్ధి, సంక్షేమం టిడిపి ద్వారానే సాధ్య మని వైసీపీ అరాచక అవినీతి పాలన అంతానికి సమయం ఆసన్నమైందని తెలుగుదేశం కూటమి అభ్యర్థి వాశంశెట్టి సుభాష్ అన్నారు .ఈమేరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన కూటమి పార్టీల శ్రేణులతో కాజులూరు మండలం అండ్రంగి, పెనుమళ్ళ ,తనుమళ్ళ ,చేదువాడ ,గ్రామాల్లో ఇంటికి వెళ్ళి ఒటర్లను కలుసుకున్నారు. ఈసందర్భంగా అండ్రంగి గ్రామంలో సర్పంచ్ పెద్దిరెడ్డి నాగ సుజాత అభ్యర్థి వాశంశెట్టి సుభాష్ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగు దేశం పార్టీలో చేరారు. అనంతరం ఆయా గ్రామాల్లో గ్రామాల్లో పర్యటించి గడపగడపకూ సూపర్ ఫిక్స్ పథకాలను వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ బలహీన వర్గాల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని అన్ని వర్గాల ప్రజలు సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ సూపర్ ఫిక్స్ పథకాలను ప్రవేశపెట్టి పేద వర్గాలను ఆదుకోవడం జరుగుతుందని, జగన్ రెడ్డి అరాచక పాలన అంతానికి ప్రతి ఒక్కరు తమ ఓటును ఉపయోగించి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి తెలుగుదేశు జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించి, వైసీపీ అరాచక పాలన అంతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు గత ఐదేళ్ల కాలంగా ఆంధ్ర రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించి అక్రమ సంపాదినే ధ్యేయంగా దోపిడీ పరిపాలన కొనసాగిస్తుందని, వైసిపి దోపిడీ పాలనతో అన్ని వర్గాలప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు గుబ్బల ఏసురాజు, అక్కల రిష్వంత్ రాయ్, సలాది నానాజీ ,పేపకాయల బాబ్జీ, జనసేన మండల అద్యక్షుడు బొండా వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

సారాయి వ్యాపారిలా మాట్లాడుతున్న జగన్!

- గంజాయి మాఫియాపై ఉక్కుపాదం
- రూరల్ ఎమ్మెల్యే
- కన్నబాబు అక్రమ సంపాదన వెయ్యి కోట్లుపైనే
- ఎమ్మెల్యేలు కన్నబాబు, ద్వారంపూడిలపై పవన్ వ్యంగ్యాస్త్రాలు
- కాకినాడ రూరల్ విజయ భేరీ బహిరంగసభ లో జనసేనాని పవన్ కళ్యాణ్

కాకినాడ, ఏప్రిల్ 27(శ్రీచక్ర) :

జగన్ సీఎంలా మాట్లాడటం లేదని ఒక సారాయి వ్యాపారిలా మాట్లాడుతున్నాడని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విమర్శించారు. మద్యపాన నిషేధం చేసాకే ఓట్లు అడుగుతానని చెప్పిన జగన్ ఏ మొహం పెట్టుకుని ఎన్నికల ప్రచారంకు వస్తున్నాడని ఎద్దేవా చేశారు. వారాహి విజయభేరీ యాత్రలో భాగంగా శనివారం కాకినాడ రూరల్ ఇంద్రపాలెంలో బహిరంగ సభలో పాల్గొన్నారు. కాకినాడ పార్లమెంట్ జనసేన అభ్యర్థి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ రూరల్ జనసేన అభ్యర్థి పంతం నానాజీ, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మీ, టిడిపి నాయకులు పిల్లి సత్యనారాయణ మూర్తి, బిజెపి కాకినాడ రూరల్ నాయకులు రంబాల వేంకటేశ్వరరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజారాజ్యం కాంగ్రెస్లో విలీనానికి ప్రధాన కారణం కన్నబాబు అని అరోపించారు. చిరంజీవి పెట్టిన బిక్షతోనే కన్నబాబు రాజకీయ నాయకుడిగా ఎదిగాడని విమర్శించారు. జగన్ సినీవాళ్ళని, ముఖ్యంగా చిరంజీవిని అవమానిస్తే స్పందించకపోవటంపై సిగ్గుందా అని ప్రశ్నించారు. కాపు రిజర్వేషన్లు ఇవ్వనని జగన్ చెప్పినప్పుడు కన్నబాబు పక్కనే ఉన్నాడని తెలిపారు. కన్నబాబు తమ్ముడు కళ్యాణ్ కృష్ణ చేసిన, చేస్తున్న భూ కబ్జాలు రౌడీయిజంతో డాక్టర్ అత్మహత్యకు పాల్పడ్డారని విమర్శించారు. నాకు తెలిసిన కన్నబాబు వేరు ఇప్పటి కన్నబాబు వేరని పేర్కొన్నారు. అంతా జగన్ మాయవల్లే ఇలా మారి పోతారన్నారు. కురసాల కన్నబాబు డొక్కు స్కూటర్పై తిరిగేవాడని, ఇప్పుడు వెయ్యి కోట్లు ఏలా సంపాదించాడన్నారు. కాకినాడ రూరల్ లో వేసిన లేఔట్లకు ఒక రేటు, నాన్ లేఔట్లకు ఒక రేటు కమీషన్ను కన్నబాబు తీసుకుంటాడని అరోపించారు. తీర ప్రాంతంలో బోట్లలో గంజాయికి అలవాటు అయిపోయి బోట్లను తగల బెడుతున్నారని, ద్వారంపూడి, కన్నబాబు అంతు తేలుస్తానని హెచ్చరించా రు. సూర్యాపేటలో మత్యకారుల 700 ఇళ్లు ఖాళీ చేయించి ల్యాండ్ను కబ్జా చేసి కొంత మందికే స్థలాలు ఇచ్చారని, కేవలం కమీషన్ కోసం కొంగోడు బ్రిడ్జి పనులు ఆపేసారన్నారు. కాకినాడ పార్లమెంట్ వైసీపీ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ ఐదు ఏళ్లకు ఒక పార్టీ మారతారని,ఇంక తనని ప్రజలేం నమ్ముతారని విమర్శించారు. దళితున్ని చంపి డోర్ డెలివరీ చేసిన అనంత బాబుని ప్రక్కనే కూర్చో బెట్టుకుంటారని ఎద్దేవా చేశారు. ద్వారంపూడి నిన్ను మర్చిపోలేదని, పిడిఎస్ రైస్ ద్వారా కోట్లు దోచేశారని, వైసిపి స్కీములు పేరు చెప్పి కోట్లు దోచేసారని ధ్వజమెత్తారు. చంద్ర బాబు జైల్లో వున్న పుడు టీడీపి తమ్ముళ్లు దిగాలుగా వున్నప్పుడు జనసేన అండగా వుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అందరూ జనసేనకు సమానమేనని కుల రాజకీయాలు చేయనని తెలిపారు. వైఎస్ జగన్ను గద్దె దించడానికి దశాబ్దం నుంచి పోరాటం చేస్తున్నా నన్నారు. మా ప్రభుత్వం వస్తే గంజాయి మాఫియాపై ఉక్కు పాదం మోపుతా మన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఇంటింటికి కుళాయిలు మంజూరు చేస్తామని, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు ఇస్తామని హామీ ఇచ్చారు. రమణయ్య పేట, వలసపాకల, సూర్యారావు పేటలో ఉన్న ఇండస్ట్రియల్ ఏరియా నుంచి శుద్ధి చేయని వ్యర్థ పదార్థాలు సముద్రంలో వదిలేయడం వల్ల మత్యసంపద నాశనం అవుతుందని అవేదన వ్యక్తంచేశారు. కూటమి అధికారంలోకి రాగానే శుద్ధి చేసి మాత్రమే సముద్రం లోకి వదిలేలా చర్యలు చేపడతామన్నారు. భగత్ సింగ్ చే గువేరా, లెనిన్, లోక్ నాయక్ జయ ప్రకాష్ జీవితాలను నేను ఆదర్శంగా తీసుకున్నాను. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీకి, ఎంపీ అభ్యర్థి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్లను గ్లాస్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కటకంశెట్టి బాబి, నులుకుర్తి వెంకటేశ్వరరావు,తుమ్మల బాబు, చప్పిడి వెంకటేశ్వరరావు, చిక్కాల దొరబాబు బీజేపీ నాయకులు పితాని లీల తదితరులు పాల్గొన్నారు

విజయవంతంగా 50 రోజులు పూర్తిచేసుకున్న బుల్లెట్ చిత్రం

బుల్లెట్ చిన్న చిత్రం కాదు.. మంచి సినిమా

హైదరాబాద్, ఏప్రిల్ 27(శ్రీచక్ర):

శ్రీ బండి సదానంద్, మెమరీ మేకర్స్ సోమిసెట్టి హరికృష్ణ సమర్పించు, తుమ్మూరు కోట ఫిలిం సర్క్యూట్ బ్యానర్ పై నిర్మించిన చిత్రం బుల్లెట్. ఎవ్వడికైనా దిగుద్ది ట్యాగ్ లైన్ తో దర్శకుడు చౌడప్ప రూపొందించారు. హీరో రవి వర్మ, సంజనా సింగ్, ఆలోక్ జైన్ ,మనీషా దేవ్, జీవ ,విజయ రంగరాజు ,సంధ్య శ్రీ, నర్సింగ్ యాదవ్, జబర్దస్త్ అప్పారావు ప్రధాన పాత్రలు పోషించారు. మార్చి 8న విడుదలైన ఈ చిత్రం 50 రోజులు పూర్తి చేసుకొని సక్సెస్ ఫుల్ గా ఇంకా థియేటర్లో కొనసాగుతుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ శుక్రవారం సాయంత్రం హైదరాబాదులోని ప్రసాద్ ల్యాబ్స్ లో ఈ చిత్ర 50 రోజుల వేడుకను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా శోభారాణి, దర్శకులు వి సముద్ర హాజరయ్యారు. శోభారాణి మాట్లాడుతూ చిన్న చిత్రాలు రెండు మూడు రోజులు కూడా ఆడని ఈ రోజుల్లో బుల్లెట్ 50 రోజులు పూర్తి చేసుకొని ఇంకా సక్సెస్ ఫుల్ గా రన్ అవడం మామూలు విషయం కాదు. బుల్లెట్ ఇప్పుడు చిన్న సినిమా కాదు మంచి చిత్రంగా పేరు తెచ్చుకుంది. దర్శకుడు చౌడప్పకి నా అభినందనలు తెలియజేస్తున్నా. ఆయన డైరెక్టర్ గా మరిన్ని మంచి సినిమాలు చేయాలని కోరుకుంటున్నా. టీమ్ అందరికీ కంగ్రాట్యులేషన్స్" అని చెప్పారు. దర్శకుడు వి సముద్ర మాట్లాడుతూ.."బుల్లెట్ చిత్రం 50 రోజుల వేడుక చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈ చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు. గోపీచంద్ ప్రభాస్ లాగా ఈ చిత్రంలోని హీరో రవివర్మ కూడా చాలా హైట్ ఉన్నాడు. తను కూడా వాళ్ళ లాగా సక్సెస్ అవ్వాలని కోరుతూ అందరికీ ఆల్ ద బెస్ట్" అని అన్నారు. హీరో రవివర్మ మాట్లాడుతూ మా సినిమాని ఇంతలా సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. నేను నటించిన మొదటి చిత్రమే 50 రోజులు పూర్తి చేసుకోవడం చాలా హ్యాపీగా ఉంది" అని చెప్పారు. దర్శకుడు చౌడప్ప మాట్లాడుతూ మంచి చిత్రాలను ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. మా చిత్రానికి ఇంత పెద్ద విజయాన్ని ఇచ్చిన ప్రతి ఒక్కరికి థాంక్స్" అని చెప్పారు. నిర్మాత గోపాల్ మాట్లాడుతూ ఈ సినిమా విజయం పై మొదటి నుంచి నమ్మకంగా ఉన్నాం. అనుకున్నట్టుగా విజయం సాధించడంతో పాటు 50 రోజులు వేడుక జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది. దర్శకుడు చౌడప్ప పడ్డ కష్టానికి ప్రతిఫలం దక్కింది. ఆయనకు నా అభినందనలు తెలియజేస్తున్నా" అని అన్నారు. చిత్ర యూనిట్ శ్రీ చక్ర మీడియా గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డా. కె. హరినాథ రెడ్డి, పారిశ్రామిక వేత్త మురళీధర్ రెడ్డితో పాటు అంతా ఈ కార్యక్రమంలో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. నటీనటులు హీరో రవి వర్మ, సంజనా సింగ్, ఆలోక్ జైన్ ,మనీషా దేవ్, జీవ ,విజయ రంగరాజు ,సంధ్య శ్రీ, నర్సింగ్ యాదవ్, జబర్దస్త్ అప్పారావు, సందీప్ రెడ్డి ,ఆనంద్ జాషువా, వైజాగ్ ప్రసాద్ ,గిరిధర్, మల్లికార్జున రావు, జగన్ తదితరులు. సాంకేతిక నిపుణులు. నిర్మాత :- ఎం సి రావు ,జి గోపాల్ ,ఎమ్.వి మల్లి ఖార్జునరావు ,కోసూరి సుబ్రహ్మణ్యం ,మని కథ-స్క్రీన్ ప్లే-దర్శకత్వం :- చౌడప్ప డైరెక్షన్ డిపార్ట్మెంట్ :- సుధీర్ రెడ్డి ,గురునాథం ,వెంకట్ ,శివ మాటలు :- నివాస్ కెమెరా :- ఆనంద్ మురుకురి సంగీతం :- సుభాష్ ఆనంద్ ఎడిటర్ :- నందమూరి హరి బ్యాగ్రౌండ్ స్కోర్, ఆర్.ఆర్ :- చిన్న ఆర్ట్స్ :- రామకృష్ణ మేకప్ :- శివ క్యాస్ట్యూమ్స్ :- నాగరాజు ప్రొడక్షన్ మేనేజర్ :- బాబు పి.ఆర్.ఓ :- హర్ష.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**